నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
ఆదివారం 10-3-2024
పేజీలు12

### విశాఖకు మరో రెండు

# వందేభారత్ రైళ్లు!

## పూరీ...సికింద్రాబాద్ మధ్య చెరో రైలు

## మార్చి 12న వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోడీ



**విశాఖపట్నం, మార్చి 9, మేజర్‌న్యూస్ :** విశాఖ నుంచి మరో రెండు కొత్త రైళ్లు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 12వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ఈ రైళ్లను ప్రారంభించనున్నారు. ఈ వార్త నిజంగా ఒఢిశా, ఉత్తరాంధ్ర ప్రజలకు శుభవార్త! విశాఖపట్నం-పూరీ , విశాఖపట్నం-సికింద్రాబాద్ మధ్య కొత్తగా ఈ రెండు వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టనున్నారు. దీంతో పాటు, డబ్లింగ్ ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో పూర్తయిన ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు కేంద్రం సుముఖంగా ఉంది. అలాగే ఈ ప్రాంతం యొక్క మొత్తం అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఉత్తర ఆంధ్ర ప్రజలకు మరో రెండు వందేభారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. విశాఖపట్నం-పూరి మధ్య ఒక వందేభారత్ రైలు మొదటి సారిగా ప్రవేశపెట్టారు. ఈ మార్గంలో వందే భారత్ రైలు లేదు. అలాగే మిగతా 2లో

# ఆధ్యాత్మిక లోకం విశాఖ తీరం!



సాగర తీరంలో శివరాత్రి స్నానాలు
తెల్లవారుజాము
నుంచే వెల్లువలా భక్తులు



2 లో

## మహిళల అభ్యున్నతికి టీడీపీ కృషి

-కలలకు రెక్కలు పథక పోస్టర్ ఆవిష్కరణ
: టీడీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పల్లా



2 లో

## అనకాపల్లి ఎంపీ బరిలో ఎంవీఆర్?

### ఇప్పటికే ప్రధాన పార్టీల ఆహ్వానం
### రెండు రోజుల్లో తుది నిర్ణయం ప్రకటించనున్న ఎంవీఆర్

అనకాపల్లి, మార్చి 9, మేజర్ న్యూస్: అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థుల పోటీ జాబితాలోకి ప్రముఖ పారిశ్రామిక వేత్త, సంఘ



సేవకులు ముత్యాల వెంకటేశ్వర రావు కూడా చేరినట్లు విశ్వ సనీయ సమాచారం. ప్రధాన పార్టీల నుంచి ఇప్పటికే ఆయనకు ఆహ్వానం అందినట్లు తెలిసింది. కాగా మిగతా 2లో



## 15న రేవంత్
# విశాఖ పర్యటన
### మారిన తేదీ

**విశాఖపట్నం, మార్చి 9, మేజర్‌న్యూస్ :**తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశాఖ పర్యటన మార్చి 15కు మారిందని కాంగ్రెస్ వార్ రూమ్ సభ్యులు వేగి వెంకట్ తెలిపారు. ఆ రోజు ఏపీసీసీ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగే మిగతా 2లో



# జగన్మోహన్‌రెడ్డిని ఎదుర్కోలేక పొత్తులు!

### ఓడిపోతానన్న భయంతో ఢిల్లీ పెద్దల వద్ద మోకరిల్లిన చంద్రబాబు - మాకు ప్రజలతో తప్ప వేరే పార్టీలతో పొత్తు అవసరం లేదు - ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన అంతిమ విజయం మాదే రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడి



**విశాఖపట్నం, మార్చి 9, మేజర్‌న్యూస్ :**ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనలేక ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై ఎన్నికల బరిలోకి దిగుతున్నాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, ఉమ్మడి విశాఖ జిల్లాల డిప్యూటీ రీజనల్ కోఆర్డి నేటర్ గుడివాడ అమర్నాథ్ అన్నారు. శనివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తే ఓడిపోవడం ఖాయమని చంద్రబాబుకు తెలిసే, పొత్తులకు వెంపర్లాడుతున్నాడని విమర్శించారు. చంద్రబాబు నాయుడు 2019లో తప్ప మిగిలిన అన్ని ఎన్నికల్లోను వివిధ పార్టీలతో పొత్తు పెట్టుకున్నారని, ఆయ నకు పొత్తులు కొత్త కాదని మంత్రి అమ ర్నాథ్ అన్నారు. ఎన్నికల సంగ్రామానికి రాష్ట్రాలు, దేశం సమాయత్తం అవు తుంటే, చంద్రబాబు మాత్రం పొత్తుల కోసం ఎక్కే గడప దిగే గడప అన్న చందంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికలకు మిగతా 2లో

# పెన్షన్ ఉద్యోగుల హక్కు- పాలకుల బిక్ష కాదు

### - వారం రోజుల్లో సిపిఎస్ రద్దు నినాదం గానే మిగిలింది - ఓ పి ఎస్ పునరుద్ధరణ చిత్తశుద్ధి కలిగిన రాజకీయ హామీ కావాలి- సామాజిక భద్రత నిచ్చే ఓ పి ఎస్ ఉద్యోగాలు నినాదం- ఓట్ ఫర్ ఓ పి ఎస్ ప్రాంతీయ సదస్సులు : యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వరరావు

**నరసన్నపేట, మార్చి 9, మేజర్‌న్యూస్ :** ఓట్ ఫర్ ఓ పి ఎస్ అనే నినాదంతో నరసన్నపేటలో నిర్వహించిన ప్రాంతీయ సమావేశంలో పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగి జీవితకాల కష్టానికి , శేషజీవితం సాఫీగా సాగడానికి భారత రాజ్యాంగం కల్పించిన పెన్షన్ హక్కును కార్పొరేట్ పోకడలతో హరించేందుకు ప్రయత్నించిన ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోవలసిన సమయం ఆసన్నమైనదని, భారత అత్యున్నత



# విశాఖకు మరో రెండు వందేభారత్ రైళ్లు!

**మొదటిపేజీ తరువాయి**

సికింద్రాబాద్ మార్గంలో ప్రస్తుతం ఉన్న వందేభారత్ రైలుకు అదనంగా మరో వందేభారత్ రైలును విశాఖపట్నం-సికింద్రాబాద్ మధ్య ప్రవేశపెట్టారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రైళ్లను ఈ నెల 12న వర్చువల్ మోడ్‌లో ఫ్లాగ్ ఆఫ్ చేస్తారని వాల్తేరు రైల్వే అధికారులు అధికారికంగా ప్రకటించారు. ఈ రెండు వందేభారత్ రైళ్లతో పాటు, కొత్తవలస-కోరాపుట్ సెక్షన్లు, కోరాపుట్-రాయగడ లైన్లలో రెండు డబ్లింగ్ ప్రాజెక్టులు, విజయనగరం-టిట్లాగఢ్ మధ్య థర్డ్ లైన్ ప్రాజెక్ట్‌లో పూర్తి చేసిన భాగాలు, గూడ్స్ షెడ్, డివిజన్ మీదుగా ఒక స్టేషన్ వన్ ప్రొడక్ట్ స్టాల్స్ వంటి వాటిని ఈ సందర్భంగా జాతికి అంకితం చేస్తారు.

**రెండు వందే భారత్ రైళ్ల తాత్కాలిక వేళలివే..!**

1. రైలు నెం. 20841 పూరీ-విశాఖపట్నం వందే భారత్ రైలు వారానికి 6 రోజులు (శనివారం మినహా) పూరిలో ప్రతి రోజు ఉదయం 05.15 గంటలకు బయలుదేరి అదే రోజు 11.30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు దిశలో రైలు నం. 20842 విశాఖపట్నం-పూరీ వందే భారత్ వారానికి 06 రోజులు (శనివారం మినహా) విశాఖపట్నం నుండి మధ్యాహ్నం 15.40 గంటలకు బయలుదేరి అదే రోజు పూరీకి రాత్రి 21.55 గంటలకు చేరుకుంటుంది. ఈ మార్గంలో ఈ రైలు ఖుర్దా రోడ్, బ్రహ్మపూర్, పలాస, శ్రీకాకుళం రోడ్, విజయనగరం, విశాఖపట్నం స్టేషన్‌లలో మాత్రమే ఆగుతుంది.

2. రైలు నెం. 20707 సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ నుండి వారానికి 06 రోజులు (గురువారం మినహా) ప్రతీ రోజు ఉదయం 5.05 గంటలకు బయలు దేరి అదే రోజు మధ్యాహ్నం 13.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు దిశలో రైలు నం. 20708 విశాఖపట్నం-సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నం నుండి వారానికి 06 రోజులు (గురువారం మినహా) మధ్యాహ్నం 14.35 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 23.20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి మరియు సామర్లకోట స్టేషన్‌లలో మాత్రమే ఆగుతుంది. స్వల్ప గంటల్లోనే గమ్యానికి చేరుకునే వారికి ఈ రైలు ఉపయోగపడతాయని రైల్వే అధికారులు చెబుతున్నారు.

# అనకాపల్లి ఎంపీ బరిలో ఎంవీఆర్?

**మొదటిపేజీ తరువాయి**

రెండు మూడు రోజుల్లో తన నిర్ణయం ప్రకటిస్తానని ఆయన నేటి దిన పత్రిక సూర్యకు శనివారం తెలియజేసారు. అనకాపల్లి జిల్లాలో ఎంవీఆర్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు పార్లమెంట్ పరిధిలో ఆయనకు ప్రత్యేకమైన బలంగా చెప్పవచ్చు. ఆ కారణం గానే ఎన్నో గ్రామాల్లో మరెందరో అభిమానులు ఆయన వెంట నిలుస్తున్నారు. ప్రతి గ్రామంలో ఎంవీఆర్ సేవ కార్యక్రమములు విస్తరించాయి. వాటిలో ప్రధానంగా దేవుని దర్శనాలు కొరకు ఉచిత బస్సు సర్వీసులు నిర్వహించడం, కేవలం 1 రూ. మధ్యాహ్న భోజనం అందజేయడం, ఉచిత అంబులెన్స్ సర్వీసులు, ఉచిత మెడికల్ క్యాపింగ్ నిర్వహించడం, మందుల పంపిణీ, ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం, మరికొందరికి ఎంవీఆర్ బ్రాండ్ బియ్యం బస్తాలు ఇవ్వడం, ఆయా గ్రామాల్లో దేవుని కార్యక్రమములకు విరాళాలు ఇవ్వడం, గుడి, చర్చి, మసీదులకు పునర్ నిర్మాణానికి ధన సహాయం చేయడం, పేద విద్యార్థులకు బట్టలు, బుక్స్, ధన సహాయము చేయడం, సన్నకారు రైతులకు ధనసహాయము చేయడం. వికలాంగులకు, వితంతువులకు తగు సహాయము చేయడం ఇప్పటివరకు నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో కొన్నిగా చెప్పవచ్చు. వీటికి తోడు ముత్యాల గార్మెంట్స్ లో మెగా జాబ్ మేళా నిర్వహించి ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం చేశారు. ఇలా చేతికి అందినంత, తాను చేయదగినంత సహాయ సహకారాలు ప్రజలకు ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఎంవీఆర్ చేస్తున్నారు. వీటినే ప్రధానాంశంగా పలు రాజకీయ పార్టీలు సైతం ఆయనకి పార్లమెంట్ సీటు ఆఫర్ ఇస్తున్నారు. ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు సైతం కోరుతున్నారు. అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా ఎంవీఆర్ సమర్థుడని, కాపు సామాజిక వర్గం కూడా ఆయనకు ఉన్న మరో బలంగా స్థానికులు భావిస్తున్నారు.

# 15న రేవంత్ విశాఖ పర్యటన

**మొదటిపేజీ తరువాయి**

బహిరంగ సభలో రేవంత్ పాల్గొంటారు. తెలంగాణాలో అధికారం చేపట్టిన తరువాత రేవంత్ రెడ్డి విశాఖపట్నం రావడం ఇదే తొలిసారి. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కార్మిక సంఘాలు దాదాపు రెండేళ్ళ నుంచీ చేస్తున్న ఉద్యమం పలచబడిపోతున్న సమయంలో రేవంత్ రావడాన్ని విశాఖ ప్రజలు, కార్మికులు హర్షిస్తున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం కాకుండా కాపాడేవిషయంలో వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోయాయి. ఈ మూడు పార్టీలు బీజేపీతో సఖ్యతగా ఉండడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ కష్ట సమయంలో రేవంత్ రావడాన్ని కొండంత అండగా ఉత్తరాంధ్ర ప్రజలు భావిస్తున్నారు.

# ఆధ్యాత్మిక లోకం..విశాఖ తీరం!

విశాఖపట్నం, మార్చి 9: విశాఖ సాగర తీరం ఆధ్యాత్మిక లోకంలా మారింది. ఇసుకేస్తే రాలనంత జనం హరహర మహాదేవ అంటూ గర్జించారు. ఓం నమశ్శివాయ: అంటూ శ్లోకాలు పలికారు. మహా శివరాత్రి నేపథ్యంలో శుక్ర, శనివారాలు ఆర్కేబీచ్‌తో పాటు నగరంలోని పలు తీర ప్రాంతాలు కిటకిటలాడాయి. కొన్ని చోట్ల ఏకాహం నిర్వహించారు. మరికొన్ని చోట్ల మంత్రాల్ని జపిస్తూ రాత్రంతా జాగారం చేశారు. ఏటా మాదిరి విశాఖ బీచ్‌లో లింగోద్భావ పూజలు ప్రదర్శించారు. విశాఖ శ్రీశారదాపీఠాధిపతులు, రాజ్యసభ మాజీ సభ్యులు టీఎస్సార్, సహా వివిధ స్వచ్ఛంద సంస్థలు శుక్రవారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అదే ప్రాంతంలో శనివారం భక్తులు బారులుతీరి పూజలు చేశారు.

గజ్జెనగూళ్ళ వద్ద చిన్నారులు

తీరంలో శనివారం తెల్లవారుజాము నుంచే భక్తులు సముద్ర స్నానాలు చేశారు. పిల్లలు ఇసుక తిన్నెల్లో గజ్జెన గూళ్లు నిర్మించి ఆటలాడుకున్నారు. పోలీసులు భారీ ఎత్తున బందోబస్తు నిర్వహించారు. గజ ఈతగాళ్లు రక్షణగా ఉన్నారు. మహిళలు పూజల అనంతరం వివిధ రూపాల్లో దానాలు చేశారు. సముద్రుడ్ని పూజిస్తూనే పరమశివుడి సేవలో తరించారు

# మహిళల అభ్యున్నతికి టీడీపీ కృషి

విశాఖపట్నం, మార్చి 9, మేజర్‌న్యూస్ :మహిళల అభ్యున్నతికి టీడీపీ కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు మహిళల అభ్యున్నతికి కలలకు రెక్కలు అనే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ అధిష్టానం రూపొందించిన సందర్భంగా శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలలకు రెక్కలు పోస్టర్ ను ఆయన మహిళలతో కలిసి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ మహిళలను సాధికారత దిశగా నడిపించాలనే ఆలోచనతో కలలకు రెక్కలు పథకాన్ని టీడీపీ జనసేన పార్టీలు తీసుకువచ్చాయన్నారు. నారా భువనేశ్వరి కలలకు రెక్కలు పథకం పోస్టర్, వెబ్ సైట్ ను ప్రారంభించారని చెప్పారు. ఉన్నత చదువులు కోసం మహిళలు తీసుకొనే రుణాలకు కలలకు రెక్కలు పథకం ద్వారా సూరిటీ తోపాటు వడ్డీని చెల్లిస్తారు అని తెలిపారు. ఆర్థిక పరిస్థితులు బాగోలేకపోవడం వలన అనేక మంది మహిళ ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. టీడీపీ జనసేన ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళల ఉన్నత చదువుకి తీసుకున్న రుణాలకు ప్రభుత్వమే సూరిటీ గా ఉంటుందని అన్నారు. మహిళలు ఉన్నత చదువు కోసం తీసుకున్న ఋణానికి ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుంది. కలలకు రెక్కలు అద్భుతమైన పథకం అని అన్నారు ఈ పథకం చాలామందికి ఉపయోగపడుతుంది. మంచి పథకం తీసుకువచ్చినందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు పథకం ఫలితాలను గ్రహించి రానున్న ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు టీడీపీ,జనసేన పార్టీలకు పట్టం కట్టాలని అన్నారు నాణ్యత లేకుండా ఫ్లోటింగ్ బ్రిడ్జి ను నిర్మించారని ఆరోపించారు. అలలు తాకిడి ఎక్కువగా ఉన్న చోట ఫ్లోటింగ్ బ్రిడ్జి ఏర్పాటు చేసి ప్రజా ధనాన్ని వృథా చేశారు మేము కలలకు రెక్కలు అని మంచి పథకాలు తెస్తుంటే వైసీపీ ప్రభుత్వం ఫ్లోటింగ్ బ్రిడ్జి పెట్టి ముక్కలు చేస్తుందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు ఎస్ అనంతలక్ష్మి తెలుగు మహిళా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గణగళ్ళ సత్య దక్షిణ నియోజకవర్గం అధ్యక్షురాలు కేదారి లక్ష్మి ఉత్తర నియోజకవర్గం అధ్యక్షురాలు తోటా శ్రీదేవి తూర్పు నియోజకవర్గం అధ్యక్షులు పల్లా ఉమారాణి పాల్గొన్నారు

# జగన్మోహన్‌రెడ్డిని ఎదుర్కోలేక పొత్తులు!

**మొదటిపేజీ తరువాయి**

మేము సిద్ధం అని జగన్మోహన్ రెడ్డి ధైర్యంగా చెబుతుంటే, చంద్రబాబు మాత్రం అమిత్ షా ఇంటిదగ్గర తాను సిద్ధం అని చెప్పుకుంటున్నాడని మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యనించారు. జగన్కు ఓటేస్తే బిజెపికి ఓటు వేసినట్టే అని గతంలో తమను విమర్శించిన చంద్రబాబు ఇప్పుడు బిజెపితో కలిసి వెళ్లడానికి సిద్ధపడిన ఆయన ప్రజలకు ఏం సమాధానం చెబుతాడని ప్రశ్నించారు. బిజెపికి, వైసిపికి మధ్య అక్రమ సంబంధాలు ఉన్నాయంటూ చంద్రబాబు నాయుడు నిరంతరం తప్పుపడుతూ వచ్చాడని, బిజెపి,వైసీపీలకు ప్రభుత్వాల మధ్య ఉన్న సంబంధాలే ఉన్నాయి తప్ప, వ్యక్తిగత సంబంధాలు లేవని జగన్మోహన్ రెడ్డి ప్రజల సాక్షిగా, ప్రధాని మోదీకి చెప్పిన విషయం చంద్రబాబుకు గుర్తులేదా? అని ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి అక్రమ రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని అమర్నాథ్ స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాన్ని తమ మీద నెట్టేయాలని చంద్రబాబు చూశాడని, ఈ విషయంలో ఇప్పుడు చంద్రబాబు ఏం చెప్తారని అమర్నాథ్ ప్రశ్నించారు. ప్రత్యేక హొదా, విభజన అంశాల మీద చంద్రబాబు ప్రజలకు ఇప్పుడు సమాధానం చెప్పగలరా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. అక్రమంగా కాంగ్రెస్ పార్టీతో సంబంధం పెట్టుకున్న చంద్రబాబు, ఇప్పుడు బిజెపితోను, ప్రాంతీయ పార్టీలతోనూ పొత్తు పెట్టుకోవడాన్ని చూస్తే ఆయనలో ఓటమి భయం స్పష్టమవుతుందని అమర్నాథ్ అన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ ఆనాడు ఢిల్లీ పెద్దలను ఎదిరిస్తే, ఈరోజు చంద్రబాబు వాళ్ళ ముందు మోకరిల్లడం ప్రజలు హర్షించరని అమర్నాథ్ అన్నారు. వృద్ధాప్య దశలో ఉన్న చంద్రబాబుకు చేతి కర్ర ఎంత అవసరమో, రాజకీయంగా ఒత్తు కూడా అంతే అవసరం అని అనిపిస్తుందని అమర్నాథ్ విమర్శించారు. ఎన్ని రాజకీయ పార్టీలు కలిసి వచ్చిన జగన్మోహన్ రెడ్డిదే అంతిమ విజయం అని ఆయన స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ గురించి మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ, తమ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి చంద్రబాబు నాయుడు అని లోకేష్ ఇప్పటికే ప్రకటించారు. ఇటువంటి అప్పుడు పవన్ కళ్యాణ్ కు అక్కడ పవర్ ఏముంటుందని ఎద్దేవా చేశారు. ప్రజలు, సంక్షేమం, అభివృద్ధి గురించి మాత్రమే జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేస్తున్నారని పొత్తుల గురించి ఆలోచన చేసే అవసరం మాకు లేదని అమర్నాథ్ తేల్చి చెప్పారు. తాము ప్రజలతోనే పొత్తు పెట్టుకుంటామని, పార్టీలతో పొత్తు అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాపులు వైసీపీకి మద్దతు ఇచ్చే విషయమై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అమర్నాథ్ సమాధానం చెబుతూ గడచిన ఎన్నికల్లో 175 సీట్లలో 31 సీట్లను కాపులకు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. అందులో 29 మంది గెలిచామని, వారిలో చాలామందికి ఉన్నతమైన పదవులు ఇచ్చారని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కాపు సంక్షేమానికి 35 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఆయన చెప్పారు. కాపులకు జగన్మోహన్ రెడ్డి చేసినంత మేలు మరే ఇతర రాజకీయ పార్టీలు కానీ రాజకీయ నాయకులు కానీ చేయలేదని అమర్నాథ్ తెలియజేశారు

# పలు బీచ్లలో తప్పిపోయిన చిన్నారులను కాపాడిన జీవీఎంసీ లైఫ్ గార్డులు,ఎన్ఫోర్స్మెంట్ బృందాలు.

విశాఖపట్నం, మార్చి 09 : మహా విశాఖ నగరపాలక సంస్థ జోన్ - 6 ,యారాడ సముద్రతీరంలో శివరాత్రి స్నానాల కొరకు వెళ్ళి మునిగిపోతూ ప్రాణాపాయ స్థితికి చేరుకున్న బాలుడిని జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించి ప్రాణాలు కాపాడడం జరిగిందని, సముద్ర తీరంలో స్నానాలకు వెళ్లి తప్పిపోయిన పలువురు చిన్నారులను జీవీఎంసీ ఎన్ఫోర్స్మెంట్ బృందం రక్షించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి కి చెందిన కుమార్ అనే 12 సంవత్సరాల బాలుడు యారాడ సముద్ర తీర ప్రాంతంలో శివరాత్రి స్నానాలకు వెళ్ళి మునిగిపోతూ ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడని , నిరంతరం నిఘాలో ఉన్న జీవీఎంసీ లైఫ్ గార్డులు కె.లోవరాజు, సిహెచ్.శ్రీనివాస్, కే..వెంకటేష్ లు గమనించి ఆ బాలుడి ప్రాణాలను కాపాడి , ప్రథమ చికిత్సను అందించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని అలాగే సముద్ర తీర ప్రాంతాలలో శివరాత్రి స్నానాలకు వెళ్లిన పలువురు చిన్నారులు తల్లిదండ్రుల నుండి తప్పిపోవడం జరిగిందని వారిని గమనించిన జీవీఎంసీ ఎన్ఫోర్స్మెంట్ బృందం వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

శివరాత్రి సందర్భంగా జీవీఎంసీ ప్రజల రక్షణ, భద్రత దృష్ట్యా విశాఖ నగర సముద్రతీర ప్రదేశాలలో పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టిందని, శివరాత్రి నాడు సముద్ర స్నానాలకు అధిక సంఖ్యలో భక్తులు వెళ్లి ప్రాణాపాయ స్థితికి చేరుకున్న వారికి జీవీఎంసీ బృందాలు ప్రజలకు భద్రతను కల్పించే చర్యలను నిరంతరం చేపట్టడం జరిగిందని, బీచ్లలో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ప్రథమ చికిత్స కేంద్రాలను జీవీఎంసీ ఏర్పాటు చేసి సేవలందించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. సముద్రంలో విహరించేందుకు విహారయాత్రికులు, తీర్థయాత్రికులు నిత్యం విశాఖ నగరానికి విచ్చేయడం జరుగుచున్నందున, ఆటవిడుపుగా , ప్రమాదవశాత్తుగా సముద్రంలో కి వెళ్ళి ప్రాణాలు కోల్పోకుండా జాగ్రత్తలు వహించాలని ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి చేశారు

# కాలుష్యం కోరల్లో వెల్లంకి గ్రామపంచాయతీ



ఆనందపురం మార్చి 9 మేజర్ న్యూస్: రోజు రోజుకి వాతావరణ పరిస్థితులు తీవ్ర ప్రభావంతో రవాణా వాహనాల వల్ల ఇప్పటికే కాలుష్యప్రాయంగా తయారవుతున్న నేపథ్యంలో దానికి తోడుగా ఫ్యాక్టరీలు నుండి వచ్చే పొగ దట్టంగా ఊళ్లకు ఊళ్ళని కప్పేస్తుంది వివరాల్లోకి వెళ్తే వెల్లంకి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కొన్ని ఫ్యాక్టరీల్లో,నుంచి వస్తున్న ,పొగ కాలుష్యంగా తయారయింది ఇలాంటివి వెల్లంకి గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాల్లో చాలా కంపెనీలు ఉన్నాయి అధికారులైతే మాత్రం ఈ విషయంలో నిమ్మకు మీరు ఎత్తనట్లు వ్యవహరిస్తున్నారని వాదనైతే బలంగా వినిపిస్తుంది. వాతావరణం మార్పులు వలన ఇప్పటికే కాలుష్యం పెరుగుతుండడంతో దాన్ని కొంతమేర అరికట్టకుండా ఇంకా కంపెనీలకు కుమ్ముకోస్తున్నారని అధికారులపై వెల్లంకి గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా చొరవ తీసుకొని కాలుష్య నివారణ చర్యలు చేపట్టి ప్రజలకు విముక్తిని కల్పిస్తున్నారని కోరుచున్నారు.

## డి.వి సూర్యనారాయణరాజుకు శభాకాంక్షలు తెలిపిన కొంకిపూడి రామకృష్ణ.



పాయకరావుపేట మార్చి 9 మేజర్ న్యూస్.ఎం.ఎస్.ఎం.ఈ డెవలప్మెంట్ చైర్మన్ గా నియమితులైన కోటవురట్ల మండలానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ డి.వి సూర్యనారాయణరాజును, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్న,పండు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపికైన కీర్తికి ప్రయాణ ఖర్చులకు రు.10,000/- అందచేత

భీమునిపట్నం, మార్చి 09, మేజర్ న్యూస్ : జాతీయ స్థాయిలో జపనీస్ యుద్ధ కళ అయిన జూడో ఆటకు మంచి స్థానం ఉంది . అందులో తగరపువలసకు చెందిన భీమిలి డిగ్రీ కాలేజ్ లో డిగ్రీ 2వ సంవత్సరం చదువుతున్న కుమారి పాలెపు కీర్తి జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపికైనది. న్యూ ఢిల్లీలో ఈ నెల 12 నుండి 14 వరకు జరుగబోవు జాతీయ స్థాయి జూడో పోటీలకు (70 కిలోల విభాగంలో) ఎంపిక అవ్వడం మన తగరపువలసకు గర్వ కారణం. నిరుపేద కుటుంబానికి చెందిన కీర్తి తండ్రి తోపుడు బండి పై ఐస్ క్రీం అమ్ముకొని, తల్లి కూలి పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోయినా దృఢ సంకల్పంతో ఆటలో మంచి ప్రావీణ్యం సాధించింది. తన ఆర్థిక పరిస్థితుల గురించి తెలుసుకున్న సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస రావు కీర్తిని అభినందిస్తూ, ఢిల్లీలో జరుగబోవు జాతీయ స్థాయి జూడో పోటీలు (70 కిలోల విభాగంలో) విజయం సాధించాలని తెలియజేస్తూ, ప్రయాణ ఖర్చుల నిమిత్తము రు.10,000/- (అక్షరముల పదివేల రూపాయలు) లను ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్, వ్యాయమ ఉపాధ్యాయులు అరుణ్



కుమార్ చేతుల మీదుగా అందించడం జరిగింది. అదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన కీర్తికి దాతలు స్పందిస్తే రాబోవు కాలంలో మరెన్నో విజయాలు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించగలదని తెలియజేసారు.

## మహిళలకు జాకెట్ పీసులు పంపిణీ



దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- మండలంలోని అంత్రిగూడ గ్రామంలోనీ పి వి టి జి గిరి మహిళలకు మానవ హక్కుల నేల నిరోధక సంఘం రాష్ట్ర ఏజెన్సీ విభాగ మహిళ అధ్యక్షురాలు కే కృష్ణకుమారి శనివారం ఆ గ్రామంలో సందర్శించి ఉచితంగా జాకెట్ పీసులను పంపిణీ చేశారు. మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిరుపేదగిరి మహిళలకు కొంత తోడ్పాటు అందించడం జరుగుతుందని మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకెళ్లి రాణించాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గజమాలతో చిక్కాలకు ఘన సన్మానం



పాయకరావుపేట మార్చ్ 9 మేజర్ న్యూస్:జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మరియు పాయకరావుపేట వైసీపీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావును శనివారం నక్కపల్లి మండల వైసిపి అధ్యక్షుడు శీరం నరసింహామూర్తి,ఇతర వైసీపీ నాయకులు శాలువ,గజమాలతో ఘనంగా సన్మానించారు.ఇటీవలే శీరం నరసింహామూర్తి ద్విచక్ర వాహన ప్రమాదానికి గురై కోలుకున్నారు.తాను ఆసుపత్రిలో ఉన్న సమయంలో వైద్యులతో నిరంతరం సంప్రదింపులు జరిపి తన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించిన చిక్కాల రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జెసిఎస్ కన్వీనర్ సూరకాసుల గోవిందు,పిఎసిఎస్ చైర్మన్ యలమంచిలి బాబురావు,గొర్ల బాబురావు,జనపరెడ్డి శేషారత్నం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాలనీలో బోరు నిర్మాణానికి భూమి పూజ



దేవరాపల్లి, మార్చి 9 మేజర్ న్యూస్ : వేసవిని దృష్టిలో ఉంచుకొని అత్యవసరంగా అంబేద్కర్ కాలనీలో చేతి పంపు బోరు నిర్మాణ పనులు చేపట్టినట్లు ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు తెలిపారు. కాలనీ వాసులు, గ్రామ సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ అభ్యర్థనతో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘం నుంచి నిధులు మంజూరయ్యాయి. దీంతో శనివారం బోరు నిర్మాణ పనులకు సర్పంచ్ పెంటమ్మ, వార్డు మెంబర్ కాటపల్లి సృజన,కాలనీ వాసులు భూమి పూజ చేశారు.గతంలో ఉన్న బోరు శిధిలావస్థకు చేరడంతో దీని స్థానంలో మరో బోరు మంజూరు చేసినందుకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడుకు , ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

అంబేద్కర్ కాలనీలో బోరు నిర్మాణానికి భూమి పూజ



దేవరాపల్లి, మార్చి 9 మేజర్ న్యూస్ : వేసవిని దృష్టిలో ఉంచుకొని అత్యవసరంగా అంబేద్కర్ కాలనీలో చేతి పంపు బోరు నిర్మాణ పనులు చేపట్టినట్లు ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు తెలిపారు. కాలనీ వాసులు, గ్రామ సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ అభ్యర్థనతో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘం నుంచి నిధులు మంజూరయ్యాయి. దీంతో శనివారం బోరు నిర్మాణ పనులకు సర్పంచ్ పెంటమ్మ, వార్డు మెంబర్ కాటపల్లి సృజన,కాలనీ వాసులు భూమి పూజ చేశారు.గతంలో ఉన్న బోరు శిధిలావస్థకు చేరడంతో దీని స్థానంలో మరో బోరు మంజూరు చేసినందుకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడుకు , ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## శివనామ స్మరణతో మారుమోగిన ముక్కంటి ఆలయాలు



నర్సీపట్నం, మార్చి 9, మేజర్ న్యూస్ : మహాశివరాత్రి సందర్భంగా నర్సీపట్నం, పరిసర ప్రాంతాలలోని శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. బలిఘట్టంలోని ప్రఖ్యాత బ్రహ్మ లింగేశ్వర స్వామి దేవాలయం, దారమఠం లోని శివాలయం, కళ్యాణపులోవ పోతురాజు బాబు ఆలయం, చీడిగుమ్మల శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి, బుచ్చంపేట ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. శివరాత్రి సందర్భంగా దేవాలయాల్లో రుద్రాభిషేకం, మహా జాగరణకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గొలుగొండ మండలం చీడిగుమ్మల దేవాలయంలో జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం ఉత్సవ మూర్తులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి కల్యాణాన్ని తిలకించి ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా బలిఘట్టం, దారమఠం, చీడిగుమ్మల ఆలయాలలో భక్తులకు భారీఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దారమఠం అన్నసంతర్పణ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సర్కిల్ పోలీసులు విశేష సేవలు అందించారు. కాగా నర్సీపట్నం ఆర్టీసీ డిపో నుండి శివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.

# 17 సూర్య పార్వతీపురం

## ఉపాధ్యాయ సీనియారిటీ జాబితా సరిచేయాలి

### ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ డిమాండ్.




పార్వతీపురం మార్చి 9 మేజర్ న్యూస్.. జిల్లా విద్యాశాఖ విడుదల చేసిన అన్ని సబ్జెక్టుల సీనియారిటీ జాబితా సరిగా లేదని వెంటనే సరి చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాలకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఇదే విషయం గతంలో పలుమార్లు జిల్లా విద్యాశాఖ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఫలితం లేకపోయింది అన్నారు. మన్యం జిల్లాకు చెందిన 10 పరీక్షలు, జవాబు పత్రాల మూల్యాంకనం కోసం ఎంఈఓ లు హెచ్ఎం ల ప్రమేయముతో సరికొత్త జాబితా తయారు చేయాలని అన్నారు. ఆ శాఖ జిల్లా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ నిబంధనల మేరకు ప్రతి మూడు నెలలకు మారు అన్ని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో జిల్లా విద్యాశాఖ అధికారి సమావేశాన్ని నిర్వహించాలని అలా జరగడం లేదని అన్నారు. శాఖాపరమైన అంశాలపై సంఘ ప్రతినిధులకు సమాచారం లేకపోవడం సోత్రంనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సానుకూల దృక్పథంతో ముందుకు పోవాలని తెలిపారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులుని కలిసిన బోనెల



పార్వతీపురం మార్చి 9 మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడు ను పార్వతిపురం నియోజకవర్గ టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి బోనాల విజయ శనివారం ఉదయం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయచంద్రను అచ్చినాయుడు అభినందిస్తూ రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో విజయదుందుభి మోగిస్తూ పార్టీకి కానుకగా ఇవ్వాలని ఆశించారు. ఎన్నికలవేళ అధికార పక్షం కుట్రలకు, కుతంత్రాలకు పాల్పడే ప్రమాదం లేకపోలేదని వాటిపట్ల అప్రమత్తంగా ఉండి క్షేత్రస్థాయిలో పార్టీని నాయకులను మరింత బలోపేతం చేస్తూ ముందుకు పోవాలని సూచించారు. విజయ్ చంద్ర సమాధానం ఇస్తూ నియోజకవర్గంలో పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పార్టీలోని అన్ని వర్గాలను కలుపుకుపోయి ఎన్నికల్లో విజయకేతనం మోగిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రేణులు వెంట ఉన్నాయి.

## జి ఎన్ పేటలో వైయస్సార్ చేయూత కార్యక్రమం

పాచిపెంట, మార్చి 9, మేజర్ న్యూస్:మండలంలో గురు నాయుడుపేటలో ఆదివారం వైయస్సార్ చేయూత కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందని వైయస్సార్ క్రాంతి పథకం (వెలుగు) ఏబీఎన్ ఈ.జయ కుమార్ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు పీడిక రాజన్న దొర ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. కావున వైఎస్ఆర్ చేయూత కార్యక్రమానికి వైయస్సార్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు మరియు మండల అధికారులు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొనీ విజయవంతం చేస్తారని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమమును గురువు నాయుడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్వహించబడుతుందని తెలిపారు

## పాచిపెంటలో ఆర్‌పిఎఫ్ జవాన్లు కవాతు



పాచిపెంట, మార్చి 9, మేజర్ న్యూస్:మండల కేంద్రమైన పాచిపెంటలో శనివారం సాయంత్రం పాచిపెంట ఎస్ ఐ పి. నారాయణరావు ఆధ్వర్యంలో ఆర్ పి ఎఫ్ పోలీసులు కవాతు నిర్వహించారు. పాచిపెంట ఏజెన్సీ అటాక్ ప్రూఫ్ పోలీస్ స్టేషన్ నుండి నుండి స్థానిక అర్ టి సి కాంప్లెక్స్ బీసీ కాలనీ వరకు సుమారు 5 కిలోమీటర్లు పాచిపెంట మెయిన్ రోడ్డు గుండా పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ నెల 13వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతున్న నేపథ్యంలో మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు మరియు గొడవలు కొట్లాటలు జరగనీయకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా సుమారు వంద మంది కేంద్ర బలగాలు ఆర్ పి ఎఫ్ జవాన్ లను పాచిపెంటకు పంపించినట్లు ఎస్ఐ పి. నారాయణరావు విలేకరులకు తెలిపారు. ఈ పోలీసుల కావాతులో ఏ ఎస్ ఐ బి ముసలయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జయహెూ ఎస్సీ - ఇంటింటి ప్రచారం



విజయనగరం కలెక్టరేట్ మార్చి 9(మేజర్ న్యూస్):తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ జనసేన విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సూచన మేరకు "జయహెూ ఎస్సీ" కార్యక్రమంను శనివారం నిర్వహించారు. నియోజకవర్గ ఎస్సి సెల్ నాయకులు శనివారం 27వ డివిజన్ జొన్నగుడ్డి – స్టేడియం పేట ప్రాంతంలో దళిత కుటుంబాల ఇంటింటి కి వెళ్లి వైకాపా ప్రభుత్వం దళితులకు చేసిన అన్యాయాలను వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో దళితులకు అందించిన పథకాలను వివరిస్తూ, దళితులకు రక్షణ, ఆర్థిక, సామాజికాభివృద్ధి కల్పించాలంటే తెలుగుదేశం పార్టీ – జనసేన పార్టీలకు మద్దతుగా దళితులందరు నిలిచి సైకిల్ గుర్తుపై ఓటు వేసి విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి. సెల్ నాయకులు గొండేలా ప్రకాష్ , రవికుమార్, తదితరులు పాల్గొన్నారు

## కౌలు రైతుల సాగు చట్టాన్ని సవరించాలి

### ఎపి కౌలు రైతుల సంఘం కార్యదర్శి ఎం.హరిబాబు



విజయనగరం బ్యూరో మార్చి 9(మేజర్ న్యూస్):కౌలు రైతుల సమస్యలు పరిష్కారం చేస్తామని,పంట సాగు చట్టాన్ని సవరిస్తామని,కౌలు రైతులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టో లో చేర్చాలని ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం స్థానిక ఎన్ పి అర్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌలు రైతుల సమస్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. నవరత్నాలు పేరుతో బటన్ నొక్కి డబ్బులు వేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కౌలు రైతులకు ఇవ్వాల్సిన 1000 కోట్లు ధాన్యం బకాయిలు ఇవ్వలేదన్నారు. అనేక పంటలకు మద్దతు ధర లేదన్నారు. అదే విధంగా పంట హక్కు దారులు చట్టాన్ని సవరించాలన్నారు. కౌలు రైతులు కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. కౌలు రైతులు అప్పుల భారిన పడుతున్నారన్నారు. పంటకు గిట్టు బాటు ధర లేకపోవడం రైతులు పంటకు గిట్టు బాటు ధర ఇవ్వకపోవడం వలన రుణ ఉబిలో కూరుకుపోతున్నారు అన్నారు. రైతులకు రుణ విముక్తి కలిగించే విధంగా ఎన్నికల మేనిఫెస్టో చేర్చి,ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. రోజూ రోజుకి సాగు విస్తీర్ణం తగ్గుతుందన్నారు. రాష్ట్రంలో 15 లక్షల నుంచి 20 లక్షలు ఎకరాలకు సాగు తగ్గిపోయిందని అన్నారు.సాగు తగ్గకుండా సరైన ప్రణాళికలు ప్రభుత్వం అమలు చేయాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాజెక్టు లు పూర్తి చేయకుండా ఉన్నాయని వాటికి తగిన నిధులు కేటాయించి నీటి ప్రాజెక్టులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలన్నారు. భూ యజమానులు సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులు అందరికీ సి సీ అర్ కార్డులు ఇవ్వాలన్నారు.ఇప్పటికే దేశ వ్యాప్తంగా రైతులు గిట్టు బాటు ధర చట్టం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారన్నారు. ఈ నెల 14 తేదిన ఢిల్లీలో లక్షలాది మందితో భారీ సభ జరగనుందని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఢిల్లీ కి రాని రైతులు కార్మిక,రైతు సంఘాలు ఐక్యవేదిక ఆధ్వర్యంలో 14 తేదిన అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు.సూర్యనారాయణ, కౌలు రైతులు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి.రాములు,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆదినారాయణ మూర్తి,కౌలు రైతుల సంఘం నాయకులు కె.నారాయణరావు, అర్.అప్పలనాయుడు లు పాల్గొన్నారు

## పెన్షన్ ఉద్యోగుల హక్కు- పాలకుల బిక్ష కాదు

మొదటిపేజీ తరువాయి

న్యాయస్థానం పెన్షన్ పాలకుల బిక్ష కాదని ఉద్యోగుల హక్కుని తీర్పునిచ్చిందని ఇప్పటికీ దానిని అర్థం చేసుకోకుండా సిపిఎస్ జిపిఎస్ అంటూ కాలం వెళ్లబుచ్చుతున్న ప్రభుత్వాలకు ఓటు ద్వారా ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబాలు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. సామాజిక భద్రతను ఇచ్చేపాత పెన్షన్ ని మాత్రమే మేము అధికారంలోకి వస్తే అమలు చేస్తామని , రాజకీయ పార్టీలు వారి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ . వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు .శ్రీకాకుళం జిల్లా లో ఓట్ ఫర్ ఓపియస్ నినాదం ను ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రజల్లోకి తీసుకెళ్లనేనే దానిలో భాగంగా శనివారం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. పెన్షన్ ఉద్యోగుల హక్కు ఇది పాలకుల బిక్ష కాదు అని చెప్పిన సుప్రీంకోర్టు తీర్పు ను అమలు చేయాల్సిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే సిపిఎస్, జిపిఎస్ విధానాలను అమలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు చేరువు చేసే ఉద్యోగ ,ఉపాద్యాయుల పట్ల ప్రభుత్వం నిలబడి సామాజిక భద్రత ఇచ్చే పాతపెన్షన్ ఇవ్వకుండా ఉండటం దారుణం అని చెప్పారు. అధికారంలోకి రావడానికి ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరొక మాట చెప్పే విధానాలను రాజకీయ పార్టీలు మానుకోవాలని హితవుపలికారు. పాత పెన్షన్ మాత్రమే అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టడంతో పాటు అధికారంలోకి వస్తే మొదటి సంతకం ఓపీఎస్ మీద చేస్తామని స్పష్టమైన హామీని పార్టీలు ప్రకటించాలని కోరారు.. ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క ఓట్లు తక్కువ గనుక వారి డిమాండ్స్ ని పట్టించుకోవాల్సిన పనిలేదని అక్కడక్కడ కొన్ని రాజకీయ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని, గత సంవత్సరం డిసెంబర్లో తెలంగాణ ఎన్నికల అనుభవాన్ని గుర్తించుకోవాలని చెప్పారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కూడా ప్రజలలో భాగమని,వారు ఎన్నికలను ప్రభావితం చేస్తారని ,వారికి కూడా కుటుంబాలు ఉంటాయనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. కార్పొరేట్ల పక్షాన,లేదా ప్రజల పక్షాన ఉంటాయో రాజకీయ పార్టీలు తేల్చుకోవాలని తెలిపారు. ఇప్పటికైనా వారికి ఇయ్యకపోతే, మాకే ఓట్లు వేస్తారని భరోసా రాజకీయ పార్టీలకు ఉండటం తగదని ప్రజల సంక్షేమాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేయాలి అని అనుకుంటే తప్పకుండా ఓపిఎస్ ని అమలు చేయాల్సిందేనని కోరారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ..కిషోర్ కుమార్ మాట్లాడుతూ అధికారంలోకి రాబోయే ముందు ఈరోజున్న ప్రభుత్వం వారంలో సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పిందని, అధికారంలోకి వచ్చాక సిపిఎస్ బదులు జిపిఎస్ విధానాన్ని తీసుకువచ్చిందని విమర్శించారు. దేశంలో మేధావులుగా చెప్పుకునే కొద్ది మంది పాత పెన్షన్ ఇస్తే ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తవోతుందని చెప్పటాన్ని తీవ్రంగా విమర్శించారు. కార్పొరేట్లకు సబ్సిడీలు ఇచ్చేటప్పుడు లేని ఆర్థిక పరిస్థితి ,పాత పెన్షన్ ఇస్తే ఎలా వస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

# వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి

## రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు



బొబ్బిలి: మార్చి 09(మేజర్ న్యూస్):రైతులు పండించే వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సిఐటియు కార్యాలయంలో శనివారం గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలం అధ్యక్షతన ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించే వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఇవ్వకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మద్దతు ధర ఇవ్వాలని రైతులు పోరాటం చేస్తే గోడి మీడియా మద్దతు ధర ఇవ్వడం సాధ్యం కాదని చెప్పడం అన్యాయమన్నారు. రైతులు పండించే వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇవ్వాలంటే రూ.10లక్షల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందని గోడి మీడియా వాదనలు చేయడం సబబు కాదన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఇవ్వాలంటే రూ.21వేల కోట్లు కేటాయిస్తే సరిపోతుందన్నారు. మత్స్య, డెయిరీ పరిశ్రమలకు మద్దతు ధర లేనప్పటికీ లాభాల్లో నడుస్తుందని వాదనలు చేయడం సరికాదన్నారు. 80శాతం మంది చిన్న,సన్నకారు రైతులు ఆధార పడుతున్న వ్యవసాయానికి మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. పంటలకు నష్టం నరిగితే భీమా ఇవ్వాలని కోరారు. మార్కెట్లో వస్తున్న ఒడిదుడుకులను తట్టుకునేందుకు మద్దతు ధర, వాతావరణంలో వస్తున్న ప్రతికూల ఒడిదుడుకులను తట్టుకునేందుకు భీమా అవసరమన్నారు. వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రధాని మోడీ స్వామినాథన్ చెప్పినట్లు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లుకు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందాలన్న, దేశ ప్రజలకు ఆహార ఉత్పత్తులు అందించాలన్న వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర సాధించే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ విధానాలకు వైసీపీ,టీడీపీ,జనసేన మద్దతు ఇవ్వడం ప్రజలకు ద్రోహం చేయడమేనన్నారు. విభజన హామీలను అమలు చేయకపోయిన అడిగే స్థితిలో వైసీపీ,టీడీపీ,జనసేన లేకపోవడం సిగ్గు చేటన్నారు.

14న ఢిల్లీ సభను జయప్రదం చేయాలి:

రాంలీల మైదానంలో ఈనెల 14న జరగనున్న రైతు సంఘాల మహా పడవో భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని మర్రాపు సూర్యనారాయణ కోరారు. ఢిల్లీ సభకు మద్దతుగా మండల, జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు చేయాలన్నారు. బహిరంగ సభ జయప్రదానికి గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. రైతు,కార్మిక సంఘాల నేతృత్వంలో సమన్వయంతో పోరాటం చేయాలన్నారు. రైతు ఉద్యమానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశం కోరింది. సమావేశంలో రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మునాయుడు, ఏఐటియుసి జిల్లా నాయకులు ఎం.శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, పెన్షనర్ల సంఘం నాయకులు వి.శేషగిరిరావు, పి.కృష్ణ, రైతు సంఘం నాయకులు యు.భూషణ్, సాంబయ్య, ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి మణికుమార్, రైతులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బేబీ నాయనను కలిసిన రాంబాబు:

బొబ్బిలి: మార్చి 09(మేజర్ న్యూస్):తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు, బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం-జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ బేబినాయన ప్రతిపాదించిన బొబ్బిలి పట్టణానికి చెందిన చీమల రాంబాబు ని "తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కమిటీ (అదనం) నియామకంలో భాగంగా సెక్రటరీగా" నియమించడం జరిగింది.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని చీమల రాంబాబు శనివారం బొబ్బిలి కోటలోకి వచ్చి గౌరవ శ్రీ బేబినాయన ని మర్యాదపూర్వకంగా కలసి పూలబొకే ఇచ్చి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# బాడంగిలో పోషన్ పఖ్వాడా ప్రారంభం



బాడంగి. మార్చి 9.(మేజర్ న్యూస్): మండలంలోని 25 పంచాయతీలో సిడిపిఓ కే రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ పక్వాడా ను ఈనెల తొమ్మిదో తేదీ నుండి 23వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు శనివారం మండలంలో గల అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ దీపం వెలిగించడం మరియు మండల స్థాయిలో 2కే ర్యాలీలు నిర్వహించారు పోషన్ పఖ్వాడా లో భాగంగారక్తహీనత శిబిరాలు మరియు ఇమ్యునైజేషన్ డ్రైవ్ నిర్వహించినట్లు పోషణ్ భీ పఢై భీ పై బ్లాక్ అండ్ ఏ డబ్ల్యు సి ఈ సి సి ఈ పై ప్రతిజ్ఞ, వివిధ విభాగాల ఫ్రంట్‌లైన్ కార్యదర్శులను నిమగ్నం చేయడం మరియుపోషణను ప్రోత్సహించే కమ్యూనిటీ గేమ్స్ లక్ష్యంగా ఉన్న వయస్సు పిల్లలకు నిర్వహించారని ఆమె తెలిపారు అంగన్‌వాడీ సేవలు మరియు ఎంపిక ప్రాముఖ్యతపై అవగాహన శిబిరాలను నిర్వహించారని వైయస్సార్ సంపూర్ణ పోషణ మరియు వైయస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు మండలంలోని అన్ని అంగన్వాడికేంద్రాల్లోనా ఈనెల 23వ తేదీ వరకు రోజుకు ఒక కార్యక్రమాలను నిర్వహించి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నారులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు

# బేబీ నాయన గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

రామభద్రపురం సూర్య న్యూస్ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బొబ్బిలి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బేబీ నాయన గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికులు లాగా పని చేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ పిలుపునిచ్చారు రామభద్రపురంలో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం కారత పత్రాలు పంపిణీ చేశారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఏన్నికల్లో తెలుగుదేశం అధికారం రావడం ఖాయం అని అన్నారు 50 సంవత్సరాలు కు బీసీలకు పెన్షన్ ఇచ్చే కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు తెలుగుదేశం పార్టీ అధికారం ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు మేలు జరిగిందని వైసీపీ అధికారంలోకి వచ్చాక ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఏ ఉపాధి జరగలేదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కరణం విజయ భాస్కర్ రావు కొట సిర్లముసర్పంచ్ ప్రతినిధి తాడీ శ్రీనివాసరావు తెలుగుదేశం నాయకులు జన్నివాసం మాజీ సర్పంచ్ యోగి నాయుడు తెలుగుదేశం నాయకులు వెంకటి తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా మహా రుద్రాభిషేకం



మేజర్ న్యూస్ మార్చి 8 నెల్లిమర్ల, మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా రామ.తీర్థం జాతరలో సీతారామనీ పేట సమీపంలో రుద్రాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నెల్లిమర్ల నియోజకవర్గం ఉమ్మడి తెలుగుదేశం జనసేన పార్టీల అభ్యర్థి లోకం మాధవి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మహా రుద్రాభిషేకం నిర్వహించారు. నియోజకవర్గం లోని అన్ని మండలాల జనసేన కార్యకర్తలు , పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విజయనగరం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచిభక్తులు విచ్చేసి రుద్రాభిషేకాన్ని తిలకించారు.సుమారు 5 వేలమంది భక్తులకి అన్న ప్రసాదాలు అందజేశారు లోకం మాధవి నియోజకవర్గంలో చేసిన పలు కార్యక్రమాలను ఎల్ ఈ డి ,స్క్రీన్ పై వేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ రుద్రాభిషేకం ఆవరణలో పలు పంచాయతీలు నుండి వచ్చిన కోలన్నను చూసి ప్రజలు తిలకించారు.ప్రాంగణమంతా శివ నామస్మరణతో మారు మోగిపోయింది.జనసేన జెండాలతో, జనసేన నినాదాలతోఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

# సూర్య విజయనగరం

# కొత్తసుంకరపాలెం లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



కొత్తవలస, మార్చి 9 మేజర్‌న్యూస్: మండలంలోని కంటకాపల్లి పంచాయతీ పరిధిలో గల కొత్త సుంకరపాలెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ రావాలమ్మ మహిళా యూత్ సభ్యులందరూ రాష్ట్ర అయ్యర్క కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దరెడ్ల శివపార్వతి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు అంధరుకి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శు భాకాంక్షలు ఒకరు ఒకరు తెలియ పరుచుకుంటూ సందడి చేశారు, . ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంచుకొని సందడి చేసారు ఈ సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన గ్రామంలో కోలాటం నిర్వహించారు అనంతరం పలు సాంస్కృతి కార్యక్రమాలు కూడా నిర్వహించారు ఈ సందర్భంగా శివ పార్వతి మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలి సమాజంలో గౌరవంగా బ్రతకాలి అన్నారు. ప్రతి మహిళా అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా పోటీ పడాలని అలాంటప్పుడు విజయం సాధించ వచ్చని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలో డ్వాక్రా మహిళలు వాలంటీర్లు ఉన్న మహిళలు తదితరులు

# కొత్తసుంకరపాలెంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



కొత్తవలస, మార్చి 9 మేజర్‌న్యూస్: మండలంలోని కంటకాపల్లి పంచాయతీ పరిధిలో గల కొత్త సుంకరపాలెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ రావాలమ్మ మహిళా యూత్ సభ్యులందరూ రాష్ట్ర అయ్యర్క కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దరెడ్ల శివపార్వతి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు అంధరుకి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శు భాకాంక్షలు ఒకరు ఒకరు తెలియ పరుచుకుంటూ సందడి చేశారు, . ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంచుకొని సందడి చేసారు ఈ సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన గ్రామంలో కోలాటం నిర్వహించారు అనంతరం పలు సాంస్కృతి కార్యక్రమాలు కూడా నిర్వహించారు ఈ సందర్భంగా శివ పార్వతి మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలి సమాజంలో గౌరవంగా బ్రతకాలి అన్నారు. ప్రతి మహిళా అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా పోటీ పడాలని అలాంటప్పుడు విజయం సాధించ వచ్చని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలో డ్వాక్రా మహిళలు వాలంటీర్లు ఉన్న మహిళలు తదితరులు

# శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో అర్ధ ఏకాహం



అనకాపల్లి, మార్చి 9, మేజర్ న్యూస్: శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో మహాశివరాత్రి మహోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారికి సంపూర్ణ రజిత ఆభరణాలతో అలంకరణ, రాత్రి నుండి ఉదయం వరకు ఓం నమశ్శివాయః పంచాక్షరి నామముతో అర్ధ ఏకాహం నిర్వహించారు, తోడు పెద్ద సేవ, అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గౌరీ పంచాయతీ దేవస్థానం అధ్యక్షులు కర్రిసన్యాసినాయుడు కార్యదర్శి బోడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడుజగదీష్, గీతా మహిళా మండలి సత్తెమ్మ తల్లి దేవస్థానం కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేశారు.

# కొబ్బరి తోటలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ఏర్పాటు చేస్తాం



అనకాపల్లి, మార్చి 9, మేజర్ న్యూస్: పట్టణంలోని గవరపాలెం దెబ్బవీధి కొబ్బరి తోటలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రెండు రోజులు పాటు నిర్వహించిన ఉత్తరాంధ్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానాన్ని గాజువాక జట్టు కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానాన్ని ఆదిరెడ్డి పాలెం జట్టు దక్కించుకుంది. తృతీయ చతుర్ధ బహుమతులను అనకాపల్లి, గుల్లేపల్లి జట్లు గెలుపొందాయి. విజేతలకు ప్రథమ బహుమతిగా 15000, ద్వితీయ బహుమతిగా 10,000, తృతీయ బహుమతిగా 6000, చతుర్ధ బహుమతిగా 4000 రూపాయలను నిర్వాహకులు అందజేశారు. పోటీలలో విజేతలకు నిర్వాహకులు ఎల్లపు గోవిందా, బుద్ధ శివ, పీలా రమణ రావు, భీమరశెట్టి లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆదినారాయణ మహిళా కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు అనకాపల్లి వాలీబాల్ అసోసియేషన్ తరపున ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిలో అనకాపల్లి కొబ్బరి తోటలో రాష్ట్రస్థాయిలో వాలీబాల్ పోటీలు నిర్వహించేందుకు తన వంతు పూర్తి సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గోవిందను కాండ్రేగుల జగన్నాధరావు, జార్జ్ క్లబ్ కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, క్రీడాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గౌరీ వ్యాయామశాల అధ్యక్షుడు కొణతాల అప్పలనాయుడు క్రీడాకారులకు వ్యక్తిగత బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పోటీల నిర్వహకులు విల్లూరి ప్రసాద్, పెంటకోట చిన్న, దాడి ఈశ్వరరావు, భీసెట్టి శ్రీనివాసరావు, రాపేటి సీతారాం, రెఫరీలు మోహన్ రావు, గిరి తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీలు మంచి ఆహారాన్ని తీసుకోవాలి

### మహిళా శిశు సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మనోరంజని



విజయనగరంబ్యూరోమార్చి 09:(మేజర్ న్యూస్):పోషణ పక్వడా లో పౌష్టికాహార పక్షోత్సవాలు 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహిం చవలసి ఉన్నది ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి విజయనగరం జిల్లాలో ఆమెపర్యటించారు. విజయనగరం బీసీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో శనివారం పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ర్యాలీని నిర్వహించారు. మహిళలందరితో ప్రతిజ్ఞచేయించడం జరిగింది.అదే విధంగా గొట్లాం అంగన్ వాడి కేంద్రంలోకూడా చేయించడం జరిగిం ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మనోరంజని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యకరంగా పుడతారని అన్నారు స్థానికంగా దొరికే మునగాకు లో ఎక్కువ పోషక విలువలు ఉంటాయి మునగాకు ఆరోగ్యానికి కూడా మంచిది అందువలన ప్రతి ఒక్కరూ తినాలని అన్నారు దాని వల్ల రక్తహీనత ఉండదని తెలిపారు . ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఫోర్ట్ ఫైడ్ రైస్ ను అందరూ చక్కగా వినియోగించుకోవాలని గంజి పారవేయకుండా త్రాగడం గాని లేదా కుక్కర్లో అన్న%శీ% వండుకోవడం గానీ చేయాలని అందువలన బియ్యంలో ఉన్న పోషక విలువలు శరీరానికి అందుతాయని తెలిపారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న రాగి పిండి అటుకులు ఖర్జూరం చెక్కిలు తినడం వల్ల మంచి ఆరోగ్యకరంగా ఉంటారన్నారు మునగాకు, కరివేపాకు, నువ్వులు ,శనగ పలుకు ఉండలు నిత్యం తినడం వలన రక్తం వృద్ధి చెంది ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చిన పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు .ఆరు నెలలు దాటిన పిల్లలకు అదనపు ఆహారాన్ని అందిస్తే పిల్లలు ఎదుగుదల బాగుంటుందన్నారు అంతేకాకుండా చురుకుగా ఉంటారని తెలిపారు. మైదా పిండితో చేసిన మరియు జంక్ పదార్థాలను తినడం వలన వచ్చే అనర్థాలను వివరించారు.ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంత కుమారి మాట్లాడుతూ ఆరు నెలల నిండిన వెంటనే ప్రతి బిడ్డకు అదనపు పౌష్టికాహారాన్ని ద్రవరూపంలోనూ గుజ్జురూపంలోని పిల్లలకు తప్పనిసరిగా పెట్టవలెనని తల్లులకు వివరించారు . ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా ఇస్తున్న పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా అందరూ వినియోగించుకోవాలని అదేవిధంగా అంగన్వాడి కేంద్రాని పిల్లలను పంపించాలన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనురాధ మరియు జానకి అంగన్వాడీ కార్యకర్తలు తిరుమల రోహిణి ప్రదీప ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ అభయ హస్తం కింద రూ.5 వేల సాయం



ఆశిల మెట్ట ( విశాఖ తూర్పు):ఇందిరమ్మ అభయ హస్తం యాప్ ను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఉత్తరాంధ్ర ఇన్చార్జి పి. రాకేష్ రెడ్డి చేతుల మీదుగా శనివారము మేఘాలయ హోటల్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమము విశాఖ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొంప గోవిందరాజు ఆధ్వర్యంలో జరిగింది. పి. రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ అభయ హస్తం పథకం కింద కింద రైస్ కార్డు గల పెద కుటుంబాలకురూ.ఐదు వేలు బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు ప్రజలను కలిసి ఈ యాప్ డౌన్ లోడ్ చేయిస్తారు. ఏ ఐ సి సీ అధ్యక్షుడుమల్లి కార్జున్ ఖర్గే ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తాం. అనంతపూర్ లో ఖర్గే ప్రకటించిన మొదటి డిక్లరేషన్ కింద ఈ యాప్ రూపకల్పన చేశారు అన్నారు.తిరుపతి లో ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటన చేసి మాట తప్పారు.విశాఖలో 15 న జరిగే సభలో తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్టీల్ ప్లాంట్ పోరాటానికి సంఘీభావంగా మద్దతు ప్రకటన వుంటుంది. రైల్వే జోన్ , ఉత్తరాంధ్ర కు ప్రత్యేక ప్యాకేజీ కోసం కూడా కాంగ్రెస్ పోరాటం సాగిస్తామని అన్నారు. రాష్ట్రంలో 20లోగాఅసెంబ్లీ అభ్యర్థుల ప్రకటన జరుగుతుంది అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. విశాఖనగరకాంగ్రెస్అధ్యక్షుడు గొంపా గోవిందరాజు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం ధ్యేయంగా కాంగ్రెస్ మేని ఫెస్టో వుంటుంది అని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలురామారావు, వి.శ్రీనివాస రావు, బుకారి మహ్మద్, అబిత, ఎం.లక్ష్మి, ఎస్.చలమో బాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పంటలు అభివృద్ధికి తార్పలీన్లు,డ్రమ్ములు పంపిణీ

పద్మనాభం, మార్చి9,మేజర్ న్యూస్: ప్రకృతి వ్యవసాయం పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్.సి.కార్పొరేషన్ ద్వారా కొవ్వాడ గ్రామంలో ఉన్న ప్రకృతి వ్యవసాయ సాగు ఎస్.సి.రైతులకు శనివారం ఎంపీపీ కె.రాంబాబు తార్పలీన్లు,డ్రమ్ములను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందజేసిన ఈ తసర్పలీన్లు,డ్రమ్ములను సద్వినియోగం చేసుకొని డ్రమ్ములలో ఘన,ద్రవ జీవామృతాలను కలుపుకొని పంటలకు పిచికారి చేయాలని ఆయన అన్నారు. గతంలో ఇచ్చిన విత్తనాలను ప్రకృతి పరంగా పండించాలని, వీటికి ప్రస్తుత మార్కెట్లో మంచి గిరాకి ఉందని ఆయన అన్నారు. ఎస్.సి.రైతులను ఆర్థికంగా బలపడడానికి సి.ఎం.జగన్ అనేక పథకాలను అములు



చేస్తున్నారని దీంతో రానున్న ఎన్నికలలో వైసీపీ గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం నూట అరవై రెండు మంది రైతులకు తార్పలీన్లును, రెండు డ్రమ్ములను అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సి.సి. దుర్గారావు , రైతులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు ఋణ మాఫీ చేసిన సిఎంజగన్



పద్మనాభం,మార్చి9, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి గతంలో పాదయాత్రలో ఇచ్చిన ప్రకారం డ్వాక్రా మహిళలకు సి.ఎం.జగన్ ఋణ మాఫీ చేసారని భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు అన్నారు. పాండ్రంగి గ్రామంలో అల్లూరి సామాజిక భవనం వద్ద ఏర్పాటు చేసిన వై.ఎస్.ఆర్.చేయూత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. గత సి.ఎం.చంద్రబాబు నాయుడులా కాకుండా ప్రస్తుత సి.ఎం.జగన్ కులం, మతం, రాజకీయం చూడకుండా అర్హులైన అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందజేసారని ఆయన అన్నారు.అనంతరం అవంతి ఉత్సాహంతో సభ సి.ఎం. జగన్ నామంతో మారుమ్రోగింది.పదేపదిసార్లు మహిళల నోటవెంబడి ఫేను గుర్తు ఉచ్చరించేటట్లు అవంతి చెప్పారు.ముందుగా మహిళా సర్పంచ ఝున్సీ, ఎంపిటీసీ నారాయణమ్మ, పి.డి, జగన్, అవంతిపై పాటపాడిన పల్లిగ్రామానికి చెందిన రెడ్డలక్ష్మిలను సన్మానించారు. అనంతరం రైతుభరోసా కేంద్రంను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, మండల వైసీపీ అధ్యక్షుడు లక్ష్మణరావు, పి ఎ సి ఎస్.చైర్మన్ అప్పారావు, నాయకులు మహేష్,సత్యనారాయణ, అప్పారావు, శివ,ఆదిబాబు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు ఆట పరికరాలు

**జిల్లాలోని 52 కేంద్రాలకు ఎంపి లాడ్స్ తో 42 వేలు విలువ గల పరికరాలు.- ఎంపి సత్యవతి**

అనకాపల్లి, మార్చి 9, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లాలోని 52 అంగన్వాడీ భవనములకు ఆట పరికరాలు సమకూర్చుట కొరకు ఎంపీ నిధుల నుండి 21.94 లక్షలు మంజూరు చేసామని, అందులో భాగంగా శనివారం వెంకుపాలెంలో గల అంగన్వాడీ భవనం నందు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ ఒక వైద్యురాలుగా తనకు పిల్లలలో మానసిక ఉల్లాసం కోసం ఆటలు తప్పనిసరిగా ఉండాలనే





ఉద్దేశంతోనే అనకాపల్లి జిల్లాలో గల 52 అంగన్వాడీ కేంద్రాలకు 42 వేల రూపాయలు చొప్పున ఆట పరికరాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎంపీ చేతులు మీదుగా గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ భరత్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, ఆంధ్ర ప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, గంగుపాం నాగేశ్వరరావు, సుంకర రవి కుమార్, పల్లా శ్రీను, సుందరయ్య పేట గ్రామ వైసీపీ నాయకులు బాధవు తాతారావు, ఎంపీటీసీ రాపేటి వెంకటేశ్వరరావు, రీజనల్ జాయింట్ డైరెక్టర్ చిన్మయి దేవి, ప్రాజెక్ట్ డైరెక్టర్ అనంతలక్ష్మి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ అన్న సమారాధన



అనకాపల్లి, మార్చి 9, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 30వ ఆరాధన, మహా శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా శనివారం ఆలయం వద్దభారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు కోసూరి మన్మధరావు, అధ్యక్షులు వానపల్లి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి కోటేశ్వరరావు, కోశాధికారి మునాసన రామకృష్ణ, పట్టణ కామాక్షి కార్పెంటర్స్ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఎంవిజిఆర్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విజయనగరం కలెక్టరేట్ మార్చి 9(మేజర్ న్యూస్):ఎం.వి.జి.ఆర్ కళాశాల యొక్క మహిళా సాధికారత సెల్ శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని న. "మహిళల్లో పెట్టుబడి పెట్టండి: పురోగతిని వేగవంతం చేయండి" అనే థీమ్తో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఎన్టియు-జివి-విజయనగరం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. జయ సుమ, అతిథిగా విశాఖపట్నం ఎన్.ఎస్.టి.ఎల్ లోని సైంటిస్ట్-జి ఎం. విజయలను ఆహ్వానించారు.ముఖ్య అతిథి, జయ సుమ గారు మాట్లాడుతూ నాయకత్వ పాత్రల్లో ఉన్న మహిళల గురించి మరియు వారు ఎదుర్కొన్న సవాళ్ల గురించి, కార్యాలయంలో వారు పొందే సెలవుల మొత్తంతో సహా వాళ్ళ అనుభవాలను పంచుకున్నారు. ఆమె ఒకే ఇంటిలోని పురుషులు మరియు మహిళలు చేసిన విభిన్న సహకారాల గురించి, వర్క్ ఫ్రొం హోమ్ నుండి చేసే పని గురించి కూడా మాట్లాడారు.గౌరవ అతిథిగా విచ్చేసిన విజయ గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బాలికలు ఎదుర్కొంటున్న వివక్షపై మాట్లాడారు. కొన్ని సమూహాల పట్ల అభిమానం కారణంగా కొంతమంది వ్యక్తులు అవకాశాలను ఎలా కోల్పోతున్నారో ఆమె వివరించారు.. విద్యావంతులు మరియు గిరిజనులకు ఉన్న అవకాశాలలో అసమానతలను గురించి ఆమె



చర్చించారు.చివరగా, మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, టెడ్ టాక్, డ్యాన్స్ కాంపిటీషన్ మరియు ప్రాజెక్ట్ ఎక్స్పో వంటి ఈవెంట్లలో విజేతలందరికీ బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.వి.జి.ఆర్ ప్రిన్సిపాల్ డా. ఆర్ రమేష్, డా. వై.ఎం.సీ శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.వి.జి.ఆర్, ప్రొఫెసర్ పీ.యా.కే ప్రభ, డబ్ల్యూఈసీ కోఆర్డినేటర్, డబ్ల్యూఈసీ విభాగం కోఆర్డినేటర్లు, మహిళా సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# బాక్సింగ్ పోటీలలో ప్రతిభ కనపరుస్తున్న సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు



పరవాడ ,మార్చి9, మేజర్ న్యూస్: బాక్సింగ్ పోటీల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచినట్లు సంస్కృతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి అన్నారు శనివారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చైర్మన్ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు ఈ సందర్భంగా మరిన్ని పోటీల్లో విద్యార్థులు పాల్గొని విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో పాల్గొన్న సంస్కృతి గ్లోబల్ ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి అభినం దనలు తెలుపుతూ జాతీయ బాక్సింగ్ పోటీలలో కూడా రాణించి ఆంధ్ర ప్రదేశ్ గౌరవ పతాకం ఎగురవెయ్యాలి అని అభిలాషించారు.ఈ క్రీడాకా రులను మరియు శిక్షకులు స్కూల్ స్పోర్ట్స్ డైరెక్టర్ జి. మధుబాబు,కృష్ణవేణి, అన్నపూర్ణలకు అభినందనలు తెలిపిన పాఠశాల సి.ఈ.ఓ కె.నిశాంత్ క్రీడల ప్రాముఖ్యత తెలుకొని తమ పిల్లలను క్రీడాకారుల తీర్చి దిద్దుటకు అవకాశం కల్పించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 15న స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారీ బహిరంగ సభ

**విశాఖపట్నంలో జరుగుతున్న సభను ఉత్తరాంధ్ర ప్రజలు విజయవంతం చేయాలి**
**- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఐ.ఆర్ గంగాధర్.**



అనకాపల్లి, మార్చి 9, మేజర్ న్యూస్: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 15వ తేదీన విశాఖపట్నంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని, ఈ సభను ఉత్తరాంధ్ర ప్రజలు విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఐ.ఆర్ గంగాధర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం అనకాపల్లి గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగే బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి, సి డబ్ల్యూ సి సభ్యులు గిడుగు రుద్రరాజు, ఉత్తరాంధ్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాకేష్ రెడ్డి విచ్చేస్తున్నారని గంగాధర్ అన్నారు. గత పది సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్న భారీ పరిశ్రమలను దశలవారీగా కార్పొరేట్ శక్తులకు ధారదత్తం చేస్తున్నారని గంగాధర్ ఆరోపించారు. ఆంధ్రాలో ఇప్పటికే గంగవరం పోర్టు ని కారు చవుగా ఆదానికి అమ్మేసిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపితో ప్రత్యక్షంగా పొత్తులకు దిగిన టిడిపి జనసేనను చిత్తుగా ఓడించాలని గంగాధర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బిజెపితో లోపాయికారి ఒప్పందం చేసుకున్న వైసిపిని కూడ ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని గంగాధర్ విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉన్నటువంటి బాబు, పవన్, జగన్ మోడీకి ముద్దుబిడ్డలని గంగాధర్ ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపితో జాటు ఈ మూడు ప్రాంతీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని గంగాధర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలో స్థానం కల్పించిన అధిష్టానానికి గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించడం పట్ల కాంగ్రెస్ నాయకులు గంగాధర్ ని పలువురు సత్కరించారు. గంగాధర్ నాయకత్వంలో ప్రభుత్వాలను, ప్రజా ప్రతినిధులను, అవినీతి అధికారులను నిలదీస్తామని అనకాపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దాసరి సంతోష్, కసింకోట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సనేడ గజాలు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎగ్గాడ భాస్కరరావు అన్నారు. అనంతరం గంగాధర్ ని ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఎరుకల హక్కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పూజారి నరసయ్య, ఏ.పి.దళిత వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనకాపల్లి శ్రీనువాసరావు, దళిత బహుజన శ్రామిక య్యూనియన్ జిల్లా కార్యదర్శి కొల్లి సత్యారావు తదితరులు పాల్గొన్నారు

# రావుపల్లి శివాలయంలో భజన కార్యక్రమం



గరుగుబిల్లి ,మార్చి 9 ,మేజర్ న్యూస్: మహాశివరాత్రి ఉత్స వాలలో భాగముగా మండల పరిధిలోని రావుపల్లి గ్రామం లోని శ్రీ ఉమా రామలిం గేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి భజన కార్య క్రమం నిర్వ హిం చారు. మహా శివరాత్రి సందర్భముగా శ్రీ ఉమా రామ లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు స్వామివారి కళ్యాణ ము%శీ%ను నిర్వహించారు. ఈమేరకు శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి భజన మండలి సభ్యులు బంకుపల్లి సూర్య నారాయణ శర్మ (సూర్యం పంతులు), బొంతాడ మహేశ్వర రావు (మహేష్) చింతాడ తవి టాచారి, తదితరుల ఆధ్వ ర్యంలో భజన కార్య క్రమము జరిగింది. ఈ కార్య క్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

17 సూర్య

# శ్రీకాకుళం

# పలాస వైసీపీ నుండి కొనసాగుతున్న వలసలు

పలాస మార్చి 9 (మేజర్ న్యూస్ ):పలాస నియోజకవర్గం మందస మండలం కొండలోగామ్, నర్సింగిపురం మరియు కుసుమాల గ్రామ పంచాయతీ లకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు సుమారు 60 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు పలాస నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి గౌతు శిరీష గారి ఆధ్వర్యంలో పలాస నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి స్వచ్ఛంద%శీ%గా వచ్చి వీరంతా టిడిపి లో చేరారు. ఈ సందర్భంగా పలువురు గిరిజన నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్లు గా వైసీపీ ప్రభుత్వం కనీసం త్రాగునీరు కూడా ఇవ్వలేదని, రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయి అని,సబ్ ప్లాన్ నిధులు మాకు లేకుండా చేశారని, గిరిజనులకు అందాల్సిన సంక్షేమ పథకాలను రద్దు చేశారని ఆరోపించారు. గౌతు శిరీష గారు మాట్లాడుతూ వైసీపీ నేతలకు అధికార వ్యామోహం తప్ప అభివృద్ధి పట్టదని ఆరోపించారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి శూన్యం అని పేర్కొన్నారు.మీరు ఎవరికి బయపడ వద్దు అని, ప్రతీ విషయంలో మీకు అందుబాటులోను ఉంటానని,అండగా ఉంటామని గౌతు శిరీష గారు హామీ ఇచ్చారు.మీరంతా పెద్దయెత్తున పార్టీలో చేరడం, పార్టీకి మరింత బలం చేకురిందని అన్నారు.రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమంతో ముందుకు వెళ్తామని,గిరిజనులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.తెలుగుదేశం పార్టీలో చేరిన వారి పేర్లు బలియాగాం గ్రామ వైసీపీ కార్యకర్తలు సవర రవి కుమార్ వైసీపీ వార్డ్ మెంబర్, సవర రామారావు, జైపాల్, దానెల్,అభిరామ్, గబ్రేల్,చిన్న రామారావు, గాంద్రుగాం గ్రామ వైసీపీ కార్యకర్తలు సవర శేఖర్, నీలయ్య, శివకుమార్, సుభాష్, మల్లేష్,ఆనందరావు, సావిత్రి, సైవేణి, మహాలక్ష్మి



దీనబంధు తంగరపుట్టి గ్రామ వైసీపీ కార్యకర్తలు సవర ఈశ్వరరావు, జీవన్, మోహనరావు, రంగారావు, ప్రశాంత్, బాలక్రిష్ణ, నర్సింగ్, శ్రీధర్, ధర్మారావు, కృష్ణమూర్తి, దివాకర్ కొండలోగామ్ గ్రామ వైసీపీ కార్యకర్తలు సవర భాస్కరరావు, బలరాం,మోహనరావు, శాంతారావు, రమణ,రామయ్య, త్రినాథరావు, నీలకంఠం మరియు సన్యాసిరావు తదితరులు చేరారు.తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసిపి గెలుపు కోసం ఎంతో కష్టపడి పనిచేసామని స్థానిక మంత్రి అప్పలరాజు గిరిజన ప్రాంతాల్లో ఈ ఐదేళ్లలో అభివృద్ధి చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ సారి కలిసి కట్టుగా పనిచేసి శిరీష గారిని గెలిపించి తీరుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల సమస్యలపై దృష్టి పెట్టిన శిరీష..

- టిడిపి ప్రభుత్వంలో పరిష్కారానికి హామీ.



పలాస మార్చి 9 (మేజర్ న్యూస్ )పలాస మున్సిపాలిటీ 29 వ వార్డు మహిళలను కలిసిన గౌతు శిరీషమహిళలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు .వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, మంచి నీటి సమస్య వైసీపీ నాయకులు వేదింపులు ను ఆమె వద్ద తెలియజేశారు.గౌతు శిరీష మాట్లాడుతూ ఎప్పుడూ ఎటువంటి సమస్యలు వచ్చినా మీ వెంటే నేను ఉంటానని హామీ ఇచ్చారు.ఎన్నికలు అయిన వెంటనే మంచినీటి సమస్యను పరిష్కరిస్తాను స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె తో పాటు వజ్జ బాబు రావు, లోడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, బడ్డ నాగరాజు, సప్పు నవీన్, జొగ మల్లి, దడియాల నర్సింహులు, కొండే నర్సింహులు, మల్లా శ్రీను, ధనుంజయ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి సీఎం అధిక ప్రాధాన్యత



మెలియాపుట్టి. మార్చి 9. మేజర్ న్యూస్:ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజనుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేస్తున్నారని జడ్పీటిసి గూడ ఎండయ్య అన్నారు. శనివారం మెలియాపుట్టి మండలం లో ఎర్రమనుగూడ, పుల్లంగి నేరడిలోవ, పాత్రలోవ గ్రామాలలో ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు గిరిజనుల అభివృద్ధి కొరకు తీసుకున్న చర్యలను వివరించారు. గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన మహానేత జగనన్న అని అన్నారు. మూడు గ్రామాలకు కోటి రూపాయలు లబ్ధి సంక్షేమ పథకాల రూపంలో సీఎం జగనన్న లబ్ధిచేకూర్చారన్నారు.మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని కోరారు. అలాగే పాతపట్నం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా మరోసారి రెడ్డి శాంతిని గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామ వాలంటీకు ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు సర్పంచ్ జీ. వసంతకుమారి, ఉప సర్పంచ్ మహాలక్ష్మి, వార్డు మెంబర్లు ,వైసీపీ నాయకులు, గృహ సారథులు, వాలంటీర్లు ఉన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి సీఎం అధిక ప్రాధాన్యత

మెలియాపుట్టి. మార్చి 9. మేజర్ న్యూస్....ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజనుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేస్తున్నారని జడ్పీటిసి గూడ ఎండయ్య అన్నారు. శనివారం మెలియాపుట్టి మండలం లో ఎర్రమనుగూడ, పుల్లంగి నేరడిలోవ, పాత్రలోవ గ్రామాలలో ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు గిరిజనుల అభివృద్ధి కొరకు తీసుకున్న చర్యలను వివరించారు. గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన మహానేత జగనన్న అని అన్నారు. మూడు గ్రామాలకు కోటి రూపాయలు లబ్ధి సంక్షేమ పథకాల రూపంలో సీఎం జగనన్న లబ్ధిచేకూర్చారన్నారు.మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని కోరారు. అలాగే పాతపట్నం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా మరోసారి రెడ్డి శాంతిని గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామ వాలంటీకు ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు సర్పంచ్ జీ. వసంతకుమారి, ఉప సర్పంచ్ మహాలక్ష్మి, వార్డు మెంబర్లు ,వైసీపీ నాయకులు, గృహ సారథులు, వాలంటీర్లు ఉన్నారు.

## ఎస్పీని అభినందించిన శ్రీమతి ధర్మాన పద్మప్రియ.



నరసన్నపేట మార్చి 9 (మేజర్ న్యూస్ ):శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీమతి జి ఆర్ రాధిక ను అభినందించిన రాష్ట్ర వైఎస్సార్సీపీ సి ఈ సి సభ్యురాలు శ్రీమతి ధర్మాన పద్మప్రియమ్మ.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ నరసన్నపేట సత్యవరం హైవే బ్రిడ్జి పై జరిగిన లారీ ప్రమాద సంఘటన లో లారీ కాబిన్ లో ఇరుక్కుపోయి, తీవ్ర గాయాలు పాలైన డ్రైవర్, క్లీనర్ ఇరువురిని అటువైపున వెళ్తున్న శ్రీకాకుళం జిల్లా ఎస్పీశ్రీమతి జి ర్ రాధిక వెంటనే స్పందించి సాహసోపేతంగా లారీ కేబిన్ లో ఇరుక్కుపోయిన ఇరువురిని పోలీసుల సహాయంతో బయటికి తీసి హాస్పిటల్ కి పంపిన నేపథ్యంలోఆమె సాహసానికి సహాయానికి అభినందనలు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఆమె చేసిన సాహస, సహాయ కార్యక్రమం మహిళలలో మరింత ఉత్తేజము,మహిళలలు అన్నింట్లో ధైర్య సాహసాలతో ముందుండాలని జిల్లా శ్రీమతి రాధిక నిరూపించి చూపించారాని ప్రత్యేక అభినందనలు తెలిపిన రాష్ట్ర వైఎస్సార్సీపీ సీఈసీ మెంబెర్ ధర్మాన పద్మప్రియ.

## ప్రభుత్వ ప్రోత్సాహంతోనే ప్రకృతి వ్యవసాయం



కొత్తూరు 09(మేజర్ న్యూస్ ) ప్రభుత్వ ప్రోత్సాహం తో ప్రకృతి వ్యవసాయం సాగు పెంపుదల కు కృషి చేస్తున్నట్లు కొత్తూరు కోపరేటివ్ సొసైటీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ అన్నారు.కొత్తూరుమండలం లబ్బ ఆర్ బి కే లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రసాయనాలు ,పురుగు మందులు వినియోగం తో పండించిన ఉత్పత్తులకు మార్కెట్ లో అధిక ధరలు లభించడమేకాకుండా ఆరోగ్య రీత్యా ఎంతో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు.ఈ విషయాన్ని రైతులు దృష్టిలో పెట్టుకొని తమకు ఉన్న పొలంలో కొంత భాగం ప్రకృతి వ్యవసాయం చేస్తూ మనవాళి మనుగడ కు రైతాంగం చేయూత నివ్వాళని ఆయనవిజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ విస్తీర్ణంపెరుగుదలకు రైతులను చైతన్యం పరచాలని కోరారుమండలం లో రైతులకు ఒక్కొక్కరికి 10,000, వేలరూపాయలు వంతున లబ్బ నుండి 11మందికి , సిర్సువాడ గ్రామం నుండి ముగ్గురు, మాతల నుండి17 మందికి యస్ సి కార్పొరేషన్ ద్వారా నవ ధాన్యాలు కిట్లు 2డ్రమ్ములు, తార్పాను‌లు పంపిణీచేశారు. వీటి ద్వారా ద్రవ జీవామృతం తయారు చేసిపంటల కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం పంపిణీ చేసిన తార్పాలిన్లు పంటలు పోకుండా ఉండేందుకు వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లు తులాల తులసీరావు,సింహాద్రి, యం టి సూర్యనారాయణ , యూనిట్ ఇంచార్జీలు పెంటయ్య గోవింద్ ఐ సి ఆర్ పి లు చిన్నమోహిని, ఆనందరావు రైతులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళి లో గడ్డి కుప్పలు దగ్ధం.



సంతబొమ్మాళి, మార్చి 9,(మేజర్ న్యూస్):మండల కేంద్రం సంతబొమ్మాళి పాత బీసీ కాలనీ (వెలమవీధి) సమీపంలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదం లో గడ్డి కుప్పలు దగ్ధమయ్యాయి. ఉదయం 9గంటల సమయం లో ప్రమాదవసాతు జరిగిన ఈ అగ్ని సంఘటన లో వెలమల అప్పారావు, చల్ల జగ్గారావు, తంగి అప్పలరాజు, పాపయ్య నలుగురు రైతులకు సంబందించిన దాదాపు 20ఎకరాలు వరి గడ్డి కాలి బూడిదయింది. కాలనీ వాసులు మంటలను ఆర్పెందుందుకు ప్రయత్నం చేసినప్పటికి కుప్పలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. అయితే దగ్గర లోఉన్న మిగతా రైతుల కుప్పలకు మంటలు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా అగ్ని మాపకం శకటం వచ్చి మంటలను పూర్తిగా అదుపు చేసింది.ఈ ప్రమాదం లో సుమారు 50 వేల రుపాయల విలువైన వరి గడ్డి కాలిపోయిందని, పశువులకు పశు గ్రాసం కోల్పోయామని రైతులు అంటున్నారు.

## తూకంలో మోసం - నాణ్యతలో లోపం..

నరసన్నపేట మార్చి 9 (మేజర్ న్యూస్ ): నరసన్నపేట పరిసర ప్రాంతాలలో వినియోగదారులను ప్రజలను తూకములోనూ నాణ్యతలోనూ మోసం చేస్తూ భారీ అక్రమాలు జరుగుతున్నాయని ఇటీవల జరిగిన ఒక సంఘటన ఉదాహరణ మాత్రమే, జమ్ము జంక్షన్ వద్ద బొరిగివలస ప్రాంతం నుండి సారవకోట వైపు ఒక రైస్ మిల్లర్ 121 బియ్యం బస్తాలు వాహనంలో తరలిస్తుండగా రాష్ట్ర పన్నుల శాఖ అధికారులు దాడులు నిర్వహించడంతో ఇలాంటి మోసాలు వెలుగులోకి వచ్చాయి. బియ్యం బస్తాలపై 26 కేజీలు అని ముద్రించి ఉంటే 25 కేజీలు మాత్రమే వాస్తవంగా ఉండడానికి గమనించారు. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఆ వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అయితే పట్టణంలో తనిఖీలు నిర్వహిస్తే ఇలాంటి సంఘటనలు అనేకం బహిర్గతం అవుతాయని ప్రజలు,వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. నాణ్యతాపరమైన లోపాలతో వినియోగదారులును నిలువునా ముంచుతున్న వ్యాపారులపై ఎటువంటి నిఘా లేకపోవడం, మోసాలకు పరిపాటిగా మారింది. షాపింగ్ మాల్స్, సూపర్ మార్కెట్లు,దుకాణాలు వాళ్లు ముద్రించిన రేట్లకు అమ్మకాలు జరుపుతూ వినియోగదారులను నిలువునా దోచేస్తున్నారు. అయితే ఆ ధరకు సరిపడా నాణ్యత ఉందా లేదా అనే అంశాన్ని మాత్రం అధికారులు నిర్ధారించాలి. కానీ అటువంటి పరిశీలనలు జరిగినట్టు ఆనవాళ్లు మాత్రం కానరావు. అందువల్ల వ్యాపారులు వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు.

## ఆ మలుపు ప్రమాదాలకు పిలుపు



నరసన్నపేట మార్చి 9 (మేజర్ న్యూస్): నరసన్నపేట పట్టణ పరిధిలోని స్థానిక పల్లిపేట జంక్షన్ వద్ద పాత బస్టాండ్ వైపు వెళ్లే మార్గంలో మురుగ కాలువ ప్రధాన రహదారి పక్కన రక్షణ లేకుండా ఉండడంతో నిరంతరము చిన్నచిన్న ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రి సమయాలలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు, పెద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమయాలలో ఈ ప్రాంతాల్లోప్ర యాణికుల బస్సులు, పాఠశాలల, కళాశాలల బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు అధిక రద్దీ ఉండడం వల్ల వాహనదారులు ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్నారు. సాయంత్రం సమయాలలో ఈ కూడలి అధిక రద్దీ కలిగి ఉండి రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారుతుందని, మద్యం దుకాణానికి అధిక సంఖ్యలో వచ్చే వాహనదారులు రోడ్డుపైన వాహనాలు నిలిపి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ట్రాఫిక్ సమస్య కూడా ఏర్పడుతుందని స్థానికులు వాపోతున్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకుని ఈ ఇబ్బందులు తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### ప్రపంచానికి స్ఫూర్తి నిచ్చే బలమైన శక్తి మహిళా మణులు : పట్టణ సిఐ నాగేశ్వరరావు



బొబ్బిలి: మార్చి 09(మేజర్ న్యూస్):అందరికి స్ఫూర్తి నిచ్చే అతిపెద్ద శక్తి మహిళలేనని బొబ్బిలి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగేశ్వరరావు అన్నారు. మహిళా దినోత్సవ నేపథ్యంలో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో విధులు నిర్వర్తించే మహిళా పోలీస్ లను సత్కరించే కార్యక్రమాన్ని బొబ్బిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా విచ్చేసిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగేశ్వరరావు చేతుల మీదుగా మహిళా పోలీస్ మంగమ్మ,భారతి, తిరుపతమ్మ, స్వాతి లకు సాలువాలు కప్పి బహుమతులను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ మహిళలు పోలీస్ ఉద్యోగాలలో రాణించటం ,ప్రతిభను కనుపరచటం సమాజానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. నేడు అన్ని రంగాలలోమహిళలు రాణిస్తున్నారని,మహిళలు విద్యావంతురాలైతే కుటుంభం బాగుంటుందని అన్నారు. ముఖ్యంగా కుటుంబాన్ని ,పనిని సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వర్తించటంలో మహిళలకు సాటి ఎవరు లేరన్నారు. అయితే మహిళలకు భద్రత, రక్షణ, హక్కుల పరిరక్షణ సమాజ బాధ్యతని ప్రతివారు మహిళను గౌరవిస్తూ వారి ఆలోచనలకు ప్రాముఖ్యతనిస్తూ సాధికారత, ఆర్ధిక అభివృద్ధి సాధించే దిశగా మహిళలను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ లోవ రాజు, రోటరీ ప్రతినిధులు గె%శీ%బలి శ్రీనివాసరావు, వి.శ్రీ హరి, రామ కృష్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### వైయస్సార్ చేయూత సభ ఏర్పాట్లును పరిశీలించిన కృష్ణ చైతన్య.

నరసన్నపేట మార్చి 9 (మేజర్ న్యూస్ ): ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు నరసన్నపేట పట్టణం సత్యవరం జంక్షన్ పైడి తల్లి అమ్మవారి ఆలయం ఎదురుగా... ఖాళీ స్థలంలో వైయస్సార్ చేయూత 4 వ విడత సంబరాలు కార్యక్రమం, బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, జేసి ఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్ల శంకర్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, రావాడ మోహన్,పాగోటి భరద్వాజ్, సురవరం పాపి నాయుడు, వాకముళ్ళు చక్రధర్, పసుపు రెడ్డి సూరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు గురై గోమాత మృతి



బొబ్బిలి: మార్చి (మేజర్ న్యూస్):స్తంభాలకు ఫ్లెక్సీలు కట్టడం వలన వాటి జిఐవైరు కిందకు వేలబడడంతో శనివారం గోమాత కు తగి లి చనిపోయిందంటున్న ఎలక్ట్రి కల్ సిబ్బంది. దయచేసి విద్యుత్ స్తంభాలకు ఫ్లెక్సీలు కట్టవద్దని విద్యుత్ అధికారులు కోరుతున్నారు. గోమాత మరణం చాలా బాధాకరం. ఫ్లెక్సీ లు కట్టడానికి, విప్పడానికి కొన్ని నియమ నిబంధనలు వుండాలి. ఎంతో మంది రకరకాల సందర్భాలలో వారికి నచ్చినచోట, నచ్చినన్ని ఫ్లెక్సీలు కట్టేసి, వాటిని విప్పడం విస్మరిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వాలు, అధికారులు ఆలోచించాలి. ఈ రోజు గోమాత అయింది. రేపు మనిషి పరిస్థితీ అదేగా!.

## ఓటర్లలో పోలింగ్ భయాలు పోగోట్టెందుకే ప్లాగ్ మార్చ్

రామభద్రపురం: సూర్య న్యూస్ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లలో పోలింగ్ పై ఉన్న భయాలు పోగొట్టి నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఫ్లాగ్ మార్చ్ (పోలీసు కవాతు) నిర్వహిస్తున్నట్లు బొబ్బిలి రూరల్ సీఐ తిరుమలరావు తెలిపారు. శనివారం కొండ కెంగువ,ఆరికతోట పంచాయతీల్లో స్థానిక ఎస్ఐ జ్ఞాన ప్రసాద్, సీఏపిఎఫ్ సాయుధ పోలీసులుతో కలిసి గ్రామమంతా కలియతిరిగి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కొనేందుకు, ప్రజల భద్రతకు పోలీసు యంత్రాంగం ఉందనే భరోసా కల్పించుటకు జిల్లా ఎస్పీ వారి ఆదేశాలతో ఫ్లాగ్ మార్చ్ చేస్తున్నట్లు వివరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత%శీ%గా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించ వద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం అందించాలని గ్రామ ప్రజలను ఈ సందర్భంగా కోరారు. గ్రామ సర్పంచ్ సుజాత,వైస్ ఎంపీపీ ప్రసాద్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### రాష్ట్ర వ్యాప్త ఏజన్సీ బంద్ విజయవంతం చేయండి




కొత్తూరు మార్చి 09(మేజర్ న్యూస్ ) రాష్ట్ర వ్యాప్తఏజన్సీ బంద్ ను విజయవంతం చేయాలని సిపిఎంజిల్లా ప్రధాన కార్యదర్శి డి గోవిందరావు పిలుపు నిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సమస్యలు పరిష్కరించాలని కోరుకుంటూ ఏజన్సీ బంద్ కుపిలుపు నివ్వడం జరిగిందని ఆయన అన్నారు. గిరిజనుల బంద్ కు సీపీయం మద్దత్తుగా ఆదివాసీజనరక్షణ దీక్షను కొత్తూరు లో చేపట్టారు. ఈ సంద ర్భంగా జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాదరావుమాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అధికం గా ఉన్న నిరుద్యోగులకు స్పెషల్ డియస్సి పెట్టి టీచర్ ఉద్యోగాలు కల్పించడం లో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. కేంద్రప్రభుత్వం అటవీ హక్కుల చట్టానికి చేసిన సవరణతో ఆదివాసీలుతమ భూములు కోల్పోతున్నారని అన్నారు. జగన్ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తామని పదేపదే చెబుతున్న ఇంతవరకు అమలు చేయ లేదన్నారు. పైగా రాజ్యాంగ విరుద్ధం గా ఏజన్సీభూములు అదానీ వంటి బడా సంస్థలకు అప్పణంగాకట్టబెడుతున్నారని ఆరోపించారు. ఈ విధంగా జగన్మోడీ ప్రభుత్వాలు ఆదివాసీలకు తీరని అన్యాయంచేస్తున్నందున గిరిజనులు గోడు అరణ్య రోదనగా మిగిలిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 6100టీచర్ పోస్టులభార్తీ కి నోటిఫికేషన్ జారీచేసింది. ఇందులో యస్ టి లకు 1025 పోస్టులు కేటాయించింది. ఐదవ షెడ్యూల్ ఏరియా లో 534పోస్టులు భార్తీ చేస్తామని చివరికి ఆదివాసీ నిరుద్యోగులకు కేవలం 38 పోస్టులు కేటాయించడం రాజ్యాంగవిరుద్ధమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునః పరిశీలించిఏజెన్సీ లో ఉద్యోగాలన్ని గిరిజన నిరుద్యోగులకు దక్కెటట్లు చట్టం చేయాలని అన్నారు. దీక్షా శిబిరం లో నిమ్మక అప్పన్న, దుర్గారావు, మోహనరావు , సింహాచలం ,లక్ష్మణరావు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సంగాం సంగమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికికోటి మంజూరు

### ఎండోమెంట్ కమిషనర్ సత్యన్నా రాయణ...



వంగర మార్చి 9 మేజర్ న్యూస్రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన పేరు ప్రఖ్యాతులున్న ఆలయాల్లో ఒకటైన సంగాం శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికికోటి రూపాయలుమంజూరు చేసినట్లు రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. శనివారం నాడుఆయన సంగమే శ్వరుని దర్శించుకోవటానికి వచ్చిన ఆయన్ని కలిసిన విలేఖర్లతో మాట్లాడారు. సీజీఎఫ్ ఫండ్స్ ను కేటా యించినట్లు పేర్కొన్నారు. ఎప్పుడా, ఎప్పుడా అని ఎదురు చూస్తున్న సంగమేశ్వర స్వామికమిటీ ఈ నిధులు మంజూరు కావటంతో సర్వత్రా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈనిధుల సంగమేశ్వరఆలయఅభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది. అదేవిధంగా శ్రీకాకుళంజిల్లాలో శ్రీముఖలింగం ఈశ్వరాలయం అభివృద్ధికిఒక కోటి రూపాయమెలియాపుట్టి రా దాస్వామిఆలయానికి కోటిరూపాయలు మంజూరు చేసినట్లుచెప్పారు. తూర్పు,పచ్చిమ గోదావరి జిల్లాలోఆలయాల కు 1700కోట్లరూపాయలు మంజూరుచేసినట్లు కొత్త ఆలయాలు, గుడులు వద్ద అభివృద్ధి పనులుకోసం కేటాయించినట్లు వివరించారు. శ్రీవాణి ట్రస్ట్ కిందనుమొదటి విడతగా రాష్ట్రం మొత్తం పైన 2800 పై చిలుక కొత్త ఆలయాలు నిర్మాణాలు,గుడులు వద్ద భక్తులు సౌకర్యార్థం నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కొత్తగా 1160 ఆలయాలు కొత్తనిర్మాణాలకు,గుడులు వద్ద అభివృద్ధిపనులకు రూ. 16.60కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. శ్రీవాణి తృష్టకిందను మంజూరు చేసిన ఆలయాల నిర్మాణ,డెవలప్మెంట్ పనులకు రూ. 10 లక్షల వంతున మంజూరుచేసినట్లు పేర్కొన్నారు. ఈ ఆలయాలుమతాలకతీతంగా బీసీ,ఎస్సీ, ఎస్ టీకులాలుండే దగ్గరనిర్మాణాలు చేపట్ట నున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ముందుగా 2750గుడులు నిర్మాణాలకు,ఆలయాల వద్ద అభివృద్ధి,కొత్త భక్తుల సౌకర్యం కోసం మంజూరు చేశామన్నారు. కొత్తగా 1243 ఆలయాల నిర్మాణాలకు కోట్లాది రూపాయల నిధులు కేటాయించినట్లు సత్యనారాయణ వివరించారు. సీజీ ఎఫ్,కామన్ గుడ్ ఫండుకిందను కొన్ని ఆలయాల నిర్మాణాలకు రూ కోటి వంతున,శ్రీవాణి ట్రస్ట్ కిందను10 లక్షలు రూపాయల వంతున మంజూరుచేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ సంగమేశ్వర స్వామిఆలయ అభివృద్ధి నిధులుతో అభివృద్ధి పనులుచేపట్టటానికి టెండర్లు పిలిచారు. రాష్ట్రంలో 3200ఆలయాలకు నిధులు మంజూరుచేసినట్లు ఆయనపేర్కొన్నారు. ఆయన ముందుగా త్రివేణి సంగమం వద్ద స్నాన మాచరించి,అనంతరం ఆ శివుని వద్ద ప్రత్యేక అభిషేకం చేశారు. కమీషనర్సత్యన్నారాయణజితో ఆలయ ప్రధానఅర్చకులు అభిషేకాన్నిజిచేయించారు. ఆయన వెంట ఆలయ అసిస్టెంట్ కమిషనర్అన్నపూర్ణమ్మ,,ఇన్స్పెక్టర్ లక్ష్మి,ఈవో రావు,ఆలయ చైర్మన్ బోనునాగరాజు,ఎంపీటీసీ ప్రతినిధి గేదెల రామకృష్ణన్నాయుడు , డాక్టర్ ఉగిరి ముత్యాలరావు, ఆలయ ప్రధానార్చకులు సిద్ధాంతం గణపతి తదితరులుపాల్గొన్నారు

### వైభవంగా శ్రీ వీరమాంబ సహిత గిరినాగేశ్వర స్వామి తీర్ధం అలరించిన గుర్రపు పందాలు



లక్కవరపుకోట మార్చి )మండలం లోని లచ్చిమిపేట గ్రామం లో వున్నా శ్రీ వీర మాంబ సహిత గిరినాగేశ్వర స్వామి తీర్ధం శనివారం వైభవంగా నిర్వహించారు ఈ సందర్బంగా స్వామి వారికి గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు రెండు రోజులు జరిగిన ఈ తీర్ధము సందర్బగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు శనివారం జరిగిన తీర్ధం లో నిర్వాహకులు గుర్రపు పందాలను నిర్వహించగా ఈ పందాలను చూసేందుకు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు తరలి వచ్చారు ఈ పందాలలో మొదటి బహుమతి దేవరపల్లి కి చెందిన రాఖీ గుర్రం 10 వేలు రెండవ బహుమతి ఖాళి గుర్రం 8 వేలు అలమండ శ్రీనురాజు కి చెందిన లక్ష్మి గుర్రము 6 వేలు 4 వ బహుమతి రాణి గుర్రం 5 వ బహుమతి బ్లాకీ 6 వ బహుమతి జ్వాలా గుర్రాలు గెలుచుకున్నాయి

## రావివలస శివాలయంలో ప్రత్యేక పూజలు

**సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో పూజలు**



గరుగుబిల్లి, మార్చి 9 ,మేజర్ న్యూస్: మండల పరిధిలోని రావివలస గ్రామములోని శివాలయ%శీ% లో ప్రత్యేక పూజలు నిర్వ హిస్తున్నారు. మహాశివరాత్రి పర్వదినమును పురస్కరించుకుని శివాల యంలో ప్రత్యేక పూజలు జరుగుతున్నాయని ఆలయ అర్చకులు సత్యనారాయణ గురుస్వామి ,కిరణ్ గురు స్వామిలు తెలిపారు. అభిషే కములు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఇదిలా ఉండగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శు క్రవారం రాత్రి ఆయా గ్రామాలలో భక్తులు జాగరణ ఉన్నారు. జాగరణ పూర్తి చేసిన భక్తులు శివాల యాల్లో ప్రత్యేక పూజలు జరిపారు

## తోటపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు



గరుగుబిల్లి, మార్చి 9, మేజర్ న్యూస్:మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో పవిత్ర నాగావలి నదీతీరమున వెంచేసి ఉన్న ప్రముఖ పుణ్య క్షేత్రం, కలియుగ ప్రత్యక్షదైవం, ఉత్తరాంధ్రలో చినతిరుపతిగా పేరుగాంచిన శ్రీవేంకటేశ్వర స్వామి, ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవెంకటేశ్వర స్వామి మరియు పద్మా వతి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు.ముందుగా శ్రీ స్వామి వారికి తలనీలాలు సమ ర్పించి తదుపరి పవిత్ర నాగావళి నదిలో స్నానమా చరించి శ్రీస్వామివారికి అభిషే కములు తదితర పూజలు నిర్వహించారు. శ్రీస్వామివారి దర్శనంకి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్య క్రమమును ఏర్పాటు చేయడం జరిగిందని దేవస్థానం కార్య నిర్వాహణా ధికారి వి వి సూర్య నారాయణ తెలిపారు. ఈకా ర్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయు డు, పేడారపు పోలిరాజు, ఆలయ కమిటీ సభ్యులు వడ్డి మహేశ్వరరావు (మహేష్) తది తరులు పాల్గొన్నారు

## నేడు ఉల్లి భద్రలో చేయూతసభ



గరుగుబిల్లి, మార్చి 9, మేజర్ న్యూస్: నాలుగవ విడత అర్హు లైన మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న వై ఎస్ ఆర్ చేయూత కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాయకులు ,కార్యకర్తలు, అధిక సంఖ్యలో తరలిరావాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు వెల్లడిం చారు. మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో శని వారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలో ఈనెల 10న మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపా%శీ% శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీవా ణి ప్రారంభించనున్న నేప థ్యంలో తగు ఏర్పాట్లు పూర్తి చేయాలని మండల వైయ స్సార్ క్రాంతి పదం ఏపిఎం పెదిరెడ్ల అప్పల నాయుడుకు తెలియజేయడం జరిగింద న్నారు. మహిళలు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు అర్హులైన మహిళలకు వైయ స్సార్ చేయూత పథక మును అందజే యడం జరుగు తుందన్నారు. ఈనెల10వ తేదీన జరగనున్న కార్య క్రమంకు ముఖ్య అతిథిగా మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం నియో జకవర్గం శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీవాణి హాజరు కానున్న నేప థ్యంలో సర్పంచులు, ఎంపీటీసీలు , నాయ కులు, కార్యకర్తలు ,అధిక సం ఖ్యలో హాజరై విజయవంతం చేయా లని ఎంపీపీ రామారావు కోరా రు.

## రాష్ట్రానికి చంద్రబాబు సీఎంగా రావడం చారిత్రాత్మక అవసరం



గరుగుబిల్లి, మార్చి 9, మేజర్ న్యూస్: ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబు నాయుడు రావలసిన చారిత్రాత్మక అవసరం ఎంతైనా ఉందని మండల తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్ అన్నారు. మండల పరిధిలోని బురద వెంక టాపురం గ్రామంలో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. త్వరలోనే జరగ నున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం ,జనసేన ఉమ్మడి ప్రభుత్వం రావడం ఖాయమని ఈసందర్భంగా జగదీష్ పేర్కొ న్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్ర బాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ లో భాగంగా ఆరు పథకాలను పక్కాగా అమలు చేయడం జరుగు తు%శీ%దన్నారు కురుపాం నియోజ కవర్గ%శీ% తెలుగుదేశం పార్టీ ,జనసేన ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి విజయం తథ్యమని తెలిపారు. వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫల మైందని పేర్కొన్నారు. సంక్షేమ పాలన చంద్ర బాబు నాయుడు తోనే సాధ్య మన్నారు. అదే విధంగా శంఖారావం కార్యక్రమంలో భాగంగా బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ తదితర వాటిని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయడం జరుగు తుందన్నారు

## రెండు ఎకరాల కాఫీ తోటల దగ్ధం.



జి మాడుగుల మేజర్ న్యూస్ మార్చి 09మండలంలోని వంతల పంచాయతీ చింతగోంది గ్రామంలో శనివారం మధ్యాహ్నం వనగల శంకు దొర, వంతల బాలకృష్ణ అనే రైతుల రెండు ఎకరాల కాఫీ తోట దగ్ధమైంది. ఎండా కాలం కావస్తుండటంతో ఆకతాయిలు తోట సమీపంలో నిప్పు అంటించారో లేదా ప్రమాద వశాత్తూ అగ్ని అంటుకుందోతెలీదు కానీ కాఫీ తోట మొత్తం అగ్నికి ఆహుతి అయ్యింది.నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని వాంతాల మాజీ సర్పంచ్ కొండబాబు, టీడీపీ నాయకులు కృష్ణ మూర్తి వైస్ సర్పంచి తిరుపతమ్మ లు కోరుతున్నారు.

## అల్లూరి పోరాటానికి చిహ్నమైన స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడండి

**సామాజిక కార్యకర్త శివ నారాయణ రాజు**



నర్సీపట్నం, మార్చి 8, మేజర్ న్యూస్ : నర్సీపట్నం పట్టణ నడిబొడ్డులో ఉన్న అల్లూరి పోరాటానికి గుర్తుగా ఉన్న బ్రిటీష్ సైనిక అధికారుల సమాధుల గల స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సామాజిక కార్యకర్త, పన్ను చెల్లింపుదారుల సంక్షేమ సంఘం కార్యదర్శి కే శివ నారాయణ రాజు విజ్ఞప్తి చేశారు. కోట్లాది రూపాయల విలువ చేసే స్థలాన్ని ఇప్పటికే కొంతమంది ఆక్రమించుకున్నారని, మరి కొంతమంది ఆక్రమణదారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారని, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని ఆయన కోరారు. ఈ స్థలాన్ని అల్లూరి స్మృతి వనంగా తీర్చిదిద్ది , చుట్టూ ప్రహరీ నిర్మించి, భావితరాలకు అల్లూరి గుర్తుగా అందుబాటులో ఉంచాలన్నారు.

## కొమనాపల్లి నుండి లుకలాం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపం



జలుమూరు మేజర్ న్యూస్ మార్చి 09:జలుమూరు మండలం కొమనాపల్లి జంక్షన్ వద్ద లుకలాం నుండి కొమనాపల్లి , వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి నిధులతో రూ.150.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణం కానున్న బిటి రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట శాసనసభ్యులు, ధర్మాన కృష్ణదాస్ మరియు రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య శంకుస్థాపన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు పైడి విటల్ రావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు మొజ్జాడ శ్యామలరావు, జేసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, వాన రాజు, మర్రివలస సర్పంచ్ పల్లి రమణ, కరకవలస రమణ, తదితరులు పాల్గొన్నారు

# కారు కొంటానని మోసం



విశాఖపట్నం, మార్చి 7: కారు కొనుగోలు చేసేందుకు ముందుకొచ్చి, ట్రయల్ వేస్తానంటూ అట్నుంచటే ఆ వాహనాన్ని మాయం చేసేసిన వ్యక్తిపై ఎంవీపీ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. సీఐ సంజీవరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మద్దిలపాలెంలోని వీకే రెసిడెన్సీకి చెందిన బుడంకాయల యశ్వంత్ సాయి (25) ఆర్కిటెక్ట్ పనులు చేసుకుంటున్నాడు. ఆయనకు ఏపీ 39 ఎంవై 4454 అనే మహీంద్రా తార్ ఎరుపురంగు కారుంది. ఆ కారును తాను అమ్మేస్తానని చెప్పడంతో గతేడాది నవంబర్ 10న జె.వినయ్ భాస్కర్ అనే వ్యక్తి ముందుకొచ్చాడు. అయితే అదే సమయంలో భాస్కర్ ఆ కారును రూ.36వేలు టోకెన్ అడ్వాన్సుగా తీసుకుని మరో వ్యక్తికి అప్పగించాడు. టెస్ట్ డ్రైవ్ చేస్తానంటూ వెళ్లి మరి ముందుకు రాలేదు. తన కారేదంటూ యశ్వంత్ తరచూ భాస్కర్‌ను అడుగుతున్నా అతడి నుంచి సమాధానం లేదు. దీంతో పోలీసుల్ని ఆశ్రయిస్తానని చెప్పడంతో భాస్కర్ అసలు విషయం చెప్పేశాడు. తాను కూడా కారు విక్రయించేందుకు రాహుల్‌రంజ్ అనే వ్యక్తికి ఇచ్చానని, టోకెన్ మొత్తం ఇచ్చి, టెస్ట్‌డ్రైవ్ పేరిట కారు తీసుకుని, మరి తిరిగి ఇవ్వలేదంటూ సమాధానం చెప్పాడు. ఎన్నాళ్లవుతున్నా తన కారు తనకు తిరిగి రాకపోవడంతో యశ్వంత్ తనకు జరిగిన మోసంపై పోలీసులకు ఫిర్యాదిచ్చాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

# డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి చేతుల మీదుగా పుస్తకావిష్కరణ




విజయనగరం టౌన్, మార్చి 9, మేజర్ న్యూస్: విజయనగరం కి చెందిన ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు చెనమల్లు మరియు సీతం ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ ఎన్. సతీష్ కుమార్ లు రచించిన "ద మేజర్ థీమ్స్ అండ్ కన్సర్న్స్ ఆఫ్ ఇండియన్ క్యాంపస్ నోవెల్" అనే పుస్తకాన్ని మాజీ పార్లమెంట్ సభ్యురాలు డా. బొత్స ఝాన్సీ లక్ష్మి , సీతం కళాశాల డైరెక్టర్ డా. మజ్జి శశిభూషణ రావు మరియు ధీర ఫౌండేషన్ అధ్యక్షులు డా. బొత్స సందీప్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ నవల లో రచయితలు భావి తరాలకు ఉపయోగపడే విషయాలను క్రోడీకరించి, వాటిని తొమ్మిది భాగాలుగా వర్గీకరించి ప్రస్తుత పుస్తకం రచించడం జరిగింది. ఈ పుస్తకం ఆవిష్కణ సందర్భంగా డా. బొత్స ఝాన్సీ లక్ష్మి రచయితలను అభినందిస్తూ, మరిన్ని పుస్తకాలను రచించాలాని కోరారు. పుస్తక రచన మరియు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ పుస్తకం ముమ్ముందు ఉన్నత విద్యను అభ్యసించబోయేవారికి బాగా ఉపయోగ పడుతుందనిడా. మజ్జి. శశిభూషణ రావు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ పుస్తకము లో చాలా విషయాలను చాలా చక్కగా పొందుపరచారని పేర్కొంటూ, డా. బొత్స సందీప్ బాబు రచయితలను అభినందించారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రఘు ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకురాలు శ్రీమతి రోహిణి చెనమల్లు, వసంత హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయుడు శ్రీ సిరిపురపు. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం జరగాలంటే మంత్రి బొత్సా తోనే సాధ్యం

### తెట్టంగిలో జూనియర్ కళాశాల మంజూరు

### విలేఖర్ల సమావేశంలో వైకాపా నాయుకులు..



గుర్ల మార్చి 9 ( మేజర్ న్యూస్)జిల్లాలో అభివృద్ధి, సంక్షేమం,మౌలిక సదుపాయాలు, విద్యారంగంలో విద్యార్థులకు అందివిడిలో కళాశాలు,పాఠశాలలు నెలకొల్పడంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్సా సత్యనారాయణ కృషి ఎనలేనిదని వైకాపా నాయకులు అభిప్రాయపడ్డారు శనివారం స్థానిక వైసిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామి నాయుడు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా వైసీపీ నాయకులు రాజాం నియోజకవర్గ పరిశీలకులు కె.వి సూర్యనారాయణ రాజు, వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు,జడ్పీటీసీ సీర అప్పలనాయుడు తదితరులు మాట్లాడుతూ గుర్ల మండలం అభివృద్ధి లో మంత్రి బొత్స జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కృషిని కొనియాడారు,అలాగే తెట్టంగి లో జూనియర్ కళాశాల నెలకొల్పడం దాదాపుగా ఇరవై గ్రామాల విద్యార్థని, విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు, అలాగే 2024 విద్య సంవత్సరంలో బోధన తరగతులు ప్రారంభమౌతాయని తెలిపారు,ఎంపీసీ, బైపిసి,సిఈసి ఐ ఈ కోర్సుల్లో ప్రవేశాలుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు,కాగా ఒక్కో గ్రూపు కు 40 సీట్స్ కేటాయింపు జరిగిందన్నారు,ఇన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న వైకాపా ప్రభుత్వాన్ని మరలా అధికారంలోకి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో తెట్టంగి పి ఏ సి ఎస్ చైర్మన్ తిరుములరాజు రవిబాబు, వైస్ ఎంపీపీ తోట తిరుపతి రావు,అంబల్ల చిన్నారావు,జిల్లా వ్యవసాయ కమిటీ సభ్యులు కెంగువ మధుసూదనరావు, డీ ఎల్ డి ఏ చైర్మన్ బెల్లాన బంగారు నాయుడు, గూడెం పి ఏ సి ఎస్ చైర్మన్ మురళి,ఎంపీటీసీ బూర్లె జోగి నాయుడు,సర్పంచ్ సారిక గోవింద, వైసీపీ కార్యకర్తలు ఇజ్జురోతు ప్రసాద్,వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు,వైసీపీ నాయుకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# పోతురాజు బాబు ఆలయానికి శనివారం పోటెత్తిన భక్తులు



రావికమతం మార్చి 9 మేజర్ న్యూస్ : కళ్యాణపు లోవ పోతురాజు బాబు ఉత్సవాలకు శనివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శుక్రవారం రాత్రి జాగరణ ఉన్నవారు, అమావాస్యనాడు స్వామిని దర్శించుకుంటే మేలు జరుగుతుందని భావించిన వారు తండోపదండాలుగా తరలి రావడంతో ఆలయ ఆవరణ మొత్తం భక్తులతో కటికటలాడింది. పది రూపాయల దర్శనం, 50 రూపాయలు దర్శనం క్యూలైన్లు భక్తులు బారులు తీరారు. అన్నప్రసాధవితరణ, మజ్జిగ వితరణ కేంద్రాల వద్ద భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయం నుంచి మూడు కిలోమీటర్ల వరకు ఇసుకస్తే రాలనంతగా భక్తులు, ద్విచక్ర వాహనాలు, బస్సులు తో నిండిపోయింది. ఆలయానికి వెళ్లేందుకు, దర్శనం అనంతరం తిరిగి వచ్చేందుకు ఏర్పాటు చేసిన బస్సులు కిక్కిరిసి పోయాయి. అడపాదడపా ట్రాఫిక్ జామ్ అయింది. ముందస్తు జాగ్రత్తగా పోలీస్ లు తీసుకున్న నిర్ణయాల వలన ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోలేదు. స్నానాల ఆచరించే రిజర్వాయర్ భక్తులతో నిండిపోయింది. ఎమ్మెల్యే ధర్మ శ్రీ తనయుడు సూర్య స్వయంగా భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.

# శివరాత్రి సందర్బంగా భీమిలి బీచ్ లో సముద్ర స్నానాల భక్తులు తో కిటకిట



భీమునిపట్నం, మార్చి 09, మేజర్ న్యూస్ : మహా శివరాత్రి నాడు ఉపవాసం ఉండి రాత్రి జాగారం చేసిన భక్తులు సముద్ర స్నానం చేస్తే పుణ్యం దక్కుతుందనే నమ్మకంతో ఉదయం నుంచే సముద్ర స్నానాలు ఆచరిస్తుంటారు. దింతో శనివారం భీమిలి బీచ్ భక్తులు తో కిట కిట లాడింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలకుండా జీవీఎంసీ వారు వాటర్ సదుపాయాలు, మహిళలు బట్టలు మార్చుకోవడానికి తాత్కాలిక రూమ్స్ ఏర్పాటులు చేశారు. ఏ.సి.పి. సతీష్, భీమిలి సి. ఐ. రమేష్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 70,000 మంది భక్తులు సముద్ర స్నానాలు ఆచరించారు. వివిధ స్వచ్ఛందలు సాగర్ అసోసియేషన్ అఫ్ వాకర్స్ అధ్యక్షులు కోట మల్లికార్జున రావు ఆధ్వర్యంలో వేడివేడి అల్లం టీ, బిస్కెట్లు పంపిణీ చేశారు. శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం, ఫాబ్, జనసేన ఆధ్వర్యంలో పులిహార భక్తులకు పంపిణీ చేశారు. ప్రజా పిత బ్రహ్మకుమారిస్, భీమిలి శాఖ ఆధ్వర్యంలో జలోద్భవ శివలింగం ప్రతిష్టించారు. స్నానం చేసిన భక్తులందరూ దర్శించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రాణ నష్టం జరగలేదు.

# 76వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సదస్సు



గాజువాక ,మేజర్ న్యూస్ గాజువాక నడుపూరు 76వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బూతు కన్వీనర్లు, వార్డు ప్రెసిడెంట్, సెక్రటరీలకు సదస్సు నిర్వహించారు. రాబోయే ఎన్నికల కార్యాచరణ పై బూత్ ఏజెంట్లకు, కార్యకర్తలకు సీనియర్ నాయకులకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ బ్రోచర్లను ఈ సందర్భంగా కార్పొరేటర్ గంధం శ్రీనివాస్ మాట్లాడుతూ బాబు షూటి భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ బ్రోచర్లను ప్రతి ఒక్క ఇంటికి అందజేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రాబోయే కాలంలో చంద్రబాబు తోనే రాష్ట్రానికి, రాష్ట్రప్రజలకు మంచి జరుగుతుందని ప్రతి ఒక్కరికి తెలియజేయవలసిందిగా ఆయన కోరారు. అనంతరం బూత్ ఏజెంట్లకు బ్రోచర్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్యదర్శి తాటికొండ సుదర్శన్ రావు, పంచదార్ల ఉగ్రం,కోన వెంకటరావు, సోములు,బొడ్డు సత్య రావు, పాముల ఉమా ,రోహిత్, సతీష్,రాజకుమార్,రాజా ఉమా శంకర్, మోహన్ రాజు, దాడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చేతుల మీదుగా టిడ్కో ఇల్లుపట్టాల పంపిణీ



విజయనగరం టౌన్, మార్చి 9, మేజర్ న్యూస్: సారిపల్లిలో నాలుగో దశలో 1024 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు మరియు ఇంటి తాళం చెవులు అందించడం జరిగింది. ఇప్పటివరకు సారిపల్లెలో నాలుగు దశలలో మొత్తం 2656 ఇంటి పట్టాలను లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ పాల్గొన్న వీరభద్రస్వామి గారు మాట్లాడుతూ నగరంలో 4 ఎండాకాలాలు వచ్చాయని నాలుగు ఎండాకాలాలలో ఎప్పుడు కూడా ప్రజలకు మంచినీటి సమస్యలు లేకుండా చేశామని అన్నారు. ఒక సామాన్య వ్యక్తి ఎమ్మెల్యే అయితే విజయనగరాన్ని ఇంత అభివృద్ధి చేసి చూపించాను, మరొకసారి అవకాశం ఇస్తే సమస్యలు లేని విజయనగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. టీడ్కో ఇంటి పట్టాలు పంపిణీ సమయంలో ఏ ఒక్కరూ లబ్ధిదారుడు రూపాయి లంచం ఇవ్వలేదని, అధికారులు సైతం లంచం తీసుకోకుండా చేసిన ఘనత కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి చెందుతుందని అన్నారుఈ కార్యక్రమంలో నగరం మేయర్ డిప్యూటీ మేయర్లు టౌన్ స్థాయి నాయకులు జోనల్ స్థాయి నాయకులు మున్సిపల్ అధికారులు లబ్ధిదారులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనుమతులు లేని 56 క్వింటాలు బియ్యం స్వాధీనం



రావికమతం మార్చి 9 మేజర్ న్యూస్: అనుమతులు లేని 56 క్వింటాలు బియ్యం రేషన్ బియ్యం అన్న అనుమానంతో విజిలెన్స్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకొని మండల కేంద్రం సివిల్ సప్లై గోడౌన్ లో భద్రపరిచారు. బుచ్చయ్యపేట మండలం గున్నెంపూడి గ్రామంలో రేషన్ బియ్యం కొనుగోలు చేసి తిరిగి మిల్లర్లకు తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు విజిలెన్స్ అనకాపల్లి జిల్లా సిఐ తిరుమలరావు శనివారం తన సిబ్బందితో గున్నంపూడిలో బియ్యం నిల్వచేసిన గదిని చుట్టుముట్టారు. దీనిలో ఉన్న 56 క్వింటాళ్ల 50 కేజీలు బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో సి ఎస్ డిటి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# పిల్లి వీర్రాజుకు అభినందనలు

**- తూర్పు సమన్వయకర్త ఎం వి వి సత్యనారాయణ**



ఆరిలోవ, మార్చి 9 (మేజర్ న్యూస్ ) జీవీఎంసీ 13వ వార్డులో గల శివాజీ నగర్ -2, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పిల్లి వీర్రాజుకు విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీగా నియమితులైన సందర్భంగా గ్రామ సంఘాల ఐక్యవేదిక, దళిత సంఘాలు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాల్గొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన సేవలను గుర్తించి ఈ పదవి అప్పగించినందుకు పార్టీ నేతలకు వీర్రాజు కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక గ్రామస్తులు, పార్టీ నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, 13వ వార్డుకార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 9 వ వార్డులో భక్తులకు ప్రసాదం పంపిణీ



ఆరిలోవ, మార్చి 9 (మేజర్ న్యూస్ ) మహాశివరాత్రి సందర్భంగా సముద్ర స్నానాలకు వచ్చిన భక్తులకు 9 వ వార్డు జోడుగుళ్లపాలెం కొత్త మాంభ ఆలయ కమిటీ సభ్యులు, వార్డు టిడిపి ఉపాధ్యక్షులు మారుపిళ్లి చిన్నారావు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా 9 వ వార్డు ఇంచార్జ్ బుదు మూరి గోవింద్ పాల్గొన్నారు. భక్తులకు ఆయన చేతుల మీదుగా ప్రసాద పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో కొత్తమాంభ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు చిన్న అప్పారావు, గురుమూర్తి, నల్ల ఈశ్వరరావు, కొన్న పకీర్, బట్టన రాంబాబు పాల్గొన్నారు.

## వీధి రోడ్లు కాలువలకు నగర మేయర్ శంకుస్థాపన



ఆరిలోవ, మార్చి 9 మేజర్ న్యూస్ ) జీవీఎంసీ 11వ వార్డు రవీంద్ర నగర్ లో శనివారం విశాఖ నగర మేయర్, అవార్డు కార్పొరేటర్ గొలగాని హరి వెంకట్ కుమారి జీవీఎంసీ 30 లక్షల వ్యయంతో కాలువలు వీధి రోడ్లకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి ధ్యేయంగా ప్రతి వార్డు సుందరవాణంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు వైసిపి సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ , జీవీఎంసీ ఏఈ , వర్క్ ఇన్స్పెక్టర్, స్థానిక గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీని గెలిపించండి..వెలగపూడికి అవకాశమివ్వండి

విశాఖపట్నం, మార్చి 8: టీడీఎజనసేన ఉమ్మడి అభ్యర్థుల్ని గెలిపించి, ఈ సారి విశాఖ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుకు మరోమారు అవకాశం ఇవ్వాలని ఆయన సతీమణి సుజన ఇంటింటి ప్రచారం చేపట్టారు. టీడీపీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల వివరాలతో కూడిన కరపత్రాల్ని పంపిణీ చేశారు. ఇంటింటి వద్ద మహిళలకు బొట్టు పెట్టి గౌరవించారు. కార్యక్రమంలో పార్టీ స్థానిక నేతలు పద్మజ, సీత, మాధురి, శ్రీలక్ష్మి, సబిత, సరోజ, రాధిక, సుమా తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన నగర మేయర్

విశాఖపట్నం మార్చి 9, మేజర్‌న్యూస్:నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పనలో భాగంగా 30 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె రెండవ జోన్ 11వ వార్డు పరిధిలోని రవీంద్ర నగర్ లో జీవీఎంసీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో వైయస్సార్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధన మేరకు విశాఖ నగరానికి ప్రపంచ స్థాయిలోనే ఒక గుర్తింపు వచ్చిందని తెలిపారు. ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు వైయస్సార్ ప్రభుత్వ మాత్రమే అందించగలుగుతుందని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా ప్రతి వీధికి రోడ్లు, కాలువలు నిర్మించడం, త్రాగునీటి సదుపాయం అందించడం జరుగుతుందని, నేడు రవీంద్ర నగర్ లో 30 లక్షల రూపాయలు జీవీఎంసీ నిధులు వెచ్చించి సీసీ రోడ్డుకు శంకుస్థాపన



చేశామన్నారు. ఈ కార్యక్రమానికి జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో పాటు వైయస్సార్సీపి వార్డు ప్రెసిడెంట్ శ్రీనివాస్ వైఎస్ఆర్సిపి నాయకులు నారాయణ, హరి, మల్లేశ్వరరావు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

# సేవామూర్తులకు ఘన సత్కారం

**వివేకానంద సంస్థలో ఘనంగా మహిళా దినోత్సవం**

విశాఖపట్నం, మార్చి 9: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంద ర్భంగా శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారు అహర్నిశలు సేవలంది స్తున్న సేవామూర్తులు శ్రీమతి భవాని, నాగమణి, సుజాత, రత్న, ఉమాదేవి, అచ్యుత, సావిత్రి, రాజేశ్వరి అమ్మ, అన్నపూర్ణ నూకాలమ్మకు ఘన సన్మానాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్, లీడర్ దినపత్రిక సంపాదకులు వి.వి.రమణమూర్తి, యువజన నాయకులు ద్రోణంరాజు శ్రీ వాత్సవ,





కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం చేతుల మీదుగా వివేకానంద మహిళా సభ్యులకు సన్మానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ ఇంటిని, పిల్లల్ని చూసుకుంటూ ఇలా వివేకానంద సంస్థలో అలుపెరగని సేవలందిస్తున్న మాతృమూర్తులకు సన్మానం చేయడం చాలా గొప్ప విషయమని తెలియజేశారు. రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి.రమణమూర్తి మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా అందరూ బయటకు రావడానికి భయపడే టైంలో, గొప్ప సేవలు అందించిన వారికి, ఇంత మంచి టీంను తయారు చేసిన వివేకానంద సంస్థ వారికి అభినందనలు తెలి పారు. శ్రీవత్సవ మాట్లాడుతూ అందరూ ఒకే మాటగా, ఐకమత్యంగా ఇతరులకు తమ సేవలను అందిస్తున్న మహిళా సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, కురుపాం మార్కెట్ చైర్మన్ టి. కృష్ణ, పైడి రత్నం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కోసమే కొత్త కోర్సులు

**ఏయూ ప్రొఫెసర్ ఆచార్య నరసింహారావు**

విశాఖపట్నం, మార్చి 9: మహిళల సాధికారత కోసమే ఏయూ ఇక్కడ స్వల్పకాలిక శిక్షణ, విలువలు జోడించే కోర్సుల్ని ప్రోత్సహిస్తోందని ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.నరసింహారావు అన్నారు. ఏయూలోని గాంధీ అధ్యయన కేంద్రం, కృష్ణా ఐవీఎఫ్ క్లినిక్ సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు నెలల సర్టిఫికెట్ కోర్సు..స్త్రీ నుంచి తల్లికి ప్రయాణం-గాంధేయ దృక్పథంను ఆయన ప్రారంభించారు. కృష్ణా ఐవీఎఫ్ క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ జీవి రామరాజు మాట్లాడుతూ మహిళలకు సాధికారత కల్పించడంతో పాటు మాతృత్వ భావనను అర్థం చేసుకోవడమే ఈ కోర్సు లక్ష్యమన్నారు. ఆధ్యాత్మిక వేత్త కామాఖ్యామృత మిషన్‌కు చెందిన వేణు శ్యామ మాట్లాడుతూ మాతృత్వ సాఫల్యత గురించి వివరిస్తూ సమాజాన్ని తీర్చిదిద్దడంలో, సంతోషకరమైన, ఆరోగ్యవంతమైన దేశాన్ని నిర్మించడంలో ఈ కేంద్రం తల్లి పాత్ర పోషిస్తోందన్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్ విభాగం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శోభశ్రీ మాట్లాడుతూ మహిళలకు గౌరవివ్వాలని, వారి సామర్థ్యానికి కూడా పెద్దపీట వేయాలన్నారు. గాంధేయ




అధ్యయన కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ కె. సీతామాణిక్యం మాట్లాడుతూ ఈ కేంద్రం విస్తరణ కార్యక్రమాలకు వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద్ రెడ్డి ఎంతగానో సహకరిస్తున్నారని కొనియాడారు. మహిళామణులకు ఈ కోర్సు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా భాషావేత్త డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ రచించిన కోర్సు మెటీరియల్ బుక్‌లెట్‌ను డాక్టర్ జీవి రామరాజు, ప్రొఫెసర్ నరసింహారావు ఆవిష్కరించారు.

# మహా శివరాత్రి శుభ సందర్భంగా లోక కళ్యాణార్థం

భీమునిపట్నం, మార్చి 09, మేజర్ న్యూస్ : మహా శివరాత్రి సందర్భంగా శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6:45 గంటలకు శివ ప్రసాదం వితరణను ఫాబ్ సభ్యులు ప్రారంభించారు. ఈసందర్భంగా 14వేల మంది భక్తులకు పులిహోర మరియు చక్కెర పొంగలి,శనగలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పెద్దలు అవంతి



శ్రీనివాస్ కి మరియు భీమిలి గ్రామ పెద్దలకు మరియు ఫాబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలని అయ్యప్ప సేవా సంఘం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం ముఖ్య సలహాదారుడు గుగ్గిళ్ళ సాయి, ప్రధాన కార్యదర్శి మొకర నర్సింగరావు, కోశాధికారి పిల్లి శ్రీను, ఉపాధ్యక్షులు కదిరి జగన్నాథం, మధు పంతులు, మోహన్ కుమార్ పాల్గొన్నారు.